


# 19వ వసంతంలోకి ... సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 22 ఫిబ్రవరి 2026 పేజీలు 11


## విద్యార్థుల విజయమే లక్ష్యం

### పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ




హైదర్‌నగర్, మేజర్ న్యూస్: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్డులో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధత కోసం నిర్వహించిన కిట్ పంపిణీ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి గాంధీ విద్యార్థులకు జామెట్రీ బాక్స్, ప్యాడ్, కలములతో కూడిన పరీక్షల కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధి తనకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్నారు. పరీక్షల సమయంలో అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని తెలిపారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో వీరోచిత పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు జీవితం యువతకు శాశ్వత స్ఫూర్తి అని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో సిద్ధమై రాబోయే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ముందుకు సాగాలని, ఎంచుకున్న రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాయి కుమార్, క్షత్రియ సేవ సమితి అధ్యక్షుడు సుధీర్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ సురేష్ వర్మ, జాయింట్ సెక్రటరీ చైతన్య వర్మ, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు రవితేజ వర్మ, యశ్వంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### డాక్టర్ కోట నీలిమ



అమీర్‌పేట,మేజర్ న్యూస్: వేసవి తీవ్రత దృష్ట్యా అగ్ని ప్రమాదాలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పీసీసీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమ పిలుపునిచ్చారు. అమీర్‌పేట మైత్రివనంలోని ఓ భవనంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం నేపథ్యంలో.. ఆమె హైడ్రా, ఫైర్ సేఫ్టీ అధికారులు, కోచింగ్ సెంటర్ల యజమానులు, స్థానిక సంఘాలతో కలిసి ప్రత్యేక అవగాహన సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిబంధనల ఉల్లంఘన, ఫైర్ ఆడిట్ నిర్వహించకపోవడం, మానవ తప్పిదాల వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. భారీ భవనాలలో తప్పనిసరిగా ఫైర్ ఎగ్జిట్లు, హైడ్రెంట్లు, స్ప్రింక్లర్లు ఉండాలన్నారు. అగ్నిమాపక శాఖ అనుమతులు తీసుకోవాలని ఆమె స్పష్టం చేశారు. ?ప్రమాదం సంభవించినప్పుడు కంగారు పడకుండా ఫైర్ అలారం మోగించాలని, లిఫ్టులకు బదులుగా మెట్లను ఉపయోగించాలని కోట నీలిమ సూచించారు. ప్రతి అంతస్తులో ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి మూడు నెలలకోసారి ఫైర్ డ్రిల్స్ నిర్వహించాలని అధికారులను కోరారు. విద్యుత్ సంబంధిత మరమ్మతులను నిపుణులతోనే చేయించాలన్నారు. లూజ్ వైరింగ్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుజాత, ఎస్సార్ నగర్ ఎస్హెచ్ఓ శ్రీనివాస్ రెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# సమతామూర్తి శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ విగ్రహ ప్రతిష్టాపన



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్‌లో సమతమూర్తి, జగత్ గురువు శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం మొదటి రోజు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి అసెంబ్లీ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ మారబోయిన రవి కుమార్ యాదవ్ హాజరై విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో సోదరభావం, సమానత్వం మరియు శాంతి స్థాపన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు గురు రవిదాస్ ని కొనియాడారు. ఆయన బోధనలు సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తూ, సమానత్వం మరియు మానవత్వం విలువలు ప్రతిపాదిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి నగర్ మోచి సంఘం సభ్యులు నాందేవ్, విశ్వనాథ్, తుకారాం, నర్సింగ్ పాల్గొన్నారు. అలాగే హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్, బీజేపీ నాయకులు రాజు గౌడ్, శివ, అశోక్, స్థానిక బస్తీ వాసులు ఆకాష్, నాగ మల్లేష్, శ్యామ్, కిరణ్ ఇతరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్ధిక్ నగర్‌లో మల్లన్న గుడి నిర్మాణ పనులు పరిశీలించిన ఆంజనేయులు సాగర్



కొండాపూర్,మేజర్ న్యూస్ : అంజయ్య నగర్ సిద్ధిక్ నగర్‌లో నిర్మాణంలో ఉన్న మల్లన్న గుడి పనులను డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ శనివారం పరిశీలించారు. దేవాలయ నిర్మాణ పురోగతిని సమీక్షించి, పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు ఆంజనేయులు సాగర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, ఆధ్యాత్మికతకు కేంద్రాలుగా నిలుస్తాయని తెలిపారు. డివిజన్‌లో మల్లన్న గుడి నిర్మాణం జరుగడం గర్వకారణమని పేర్కొంటూ, నిర్మాణ పనులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లన్న గుడి కమిటీ అధ్యక్షులు బసవరాజు , సిద్ధిక్ నగర్ కాలనీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి , జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి నాయకులు యాదయ్య గౌడ్ , గోపాల్ గౌడ్ , సంతోష్ , రాము యాదవ్ , రాము, సాగర్ , ఆనంద్ , కమిటీ సభ్యులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఈనెల 23 నుండి మార్చి 1 వరకు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో శ్రీ దేవి భాగవత ప్రవచన సప్తాహం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః బ్రహ్మ శ్రీ యనమండ్ర భువనమోహన్ శర్మ చే వనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ప్రాంగణంలో ఈనెల 23వ తేదీ నుండి మార్చి 1వ తేదీ ఆదివారం వరకు ప్రతి రోజు సాయంత్రం శ్రీ దేవి భాగవత ప్రవచనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ వేముల జయరాములు, ప్రధాన కార్యదర్శి అల్లాడి లక్ష్మినారాయణ, కోశాధికారి గుంత వెంకటస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీవేంకట రమణాచార్యులు – వనస్థలిపురం భక్త సమాజం సిహెచ్.వి.ఆర్.కె మూర్తి వారల సహకారంతో జరిగే ఈ సప్తాహ కార్యక్రమంలో కాలనీల వాసులు, భక్తులు పాల్గొని భక్తి, జ్ఞానం, వైరాగ్యాలను సమన్వయించి ఉపాసన మార్గాన్ని సులభంగా బోధించే శ్రీ దేవి భాగవతాన్ని విని శ్రీ వాసవి మాత కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఆపద మొక్కుల శ్రీ వేంకటేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

### టి.ఆర్.పి ఎల్బీనగర్ ఇన్‌చార్జ్ బొంగు వెంకటేష్‌గౌడ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఅఖండ కోటి భక్తుల ఆపద మొక్కుల వాడు శ్రీ వేంకటేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ బొంగు వెంకటేశ్‌గౌడ్ ఆకాంక్షించారు. స్వామి వారి దయతో బడుగులకు రాజ్యాధికారం సిద్ధించాలని కోరారు. శనివారం తెల్లవారుఝామున బొంగు వెంకటేష్‌గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అందరూ సుఖ శాంతులతో ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. స్వామి వారి కరుణా కటాక్షాలతో బడుగులు రాజ్యాధికారం సాధన దిశగా పయనించాలని కోరారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయకత్వంలోని టి.ఆర్.పి 2028లో అధికారంలోకి వచ్చే విధంగా తామంతా ముందుకు సాగుతామని వెంకటేశ్‌గౌడ్ తెలిపారు.



# వార్డు సభ్యులకు ముగిసిన శిక్షణ



కొందుర్గు, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 21): మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలోని సమావేశపు మందిరంలో వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న మొదటి విడిత శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ నెల 17 తేదీ నుంచి శనివారం వరకు 5 రోజుల పాటు వార్డు సభ్యులకు పంచాయితీ రాజ్ చట్టంపై, గ్రామ పంచాయితీల్లో వార్డు సభ్యుల పాత్ర, వార్డు సభ్యులకు ఉండే అధికారాలు, బాధ్యతల గురించి అవగాహన కల్పించారు. 5 రోజల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులకు అధికారులు సర్టిఫికేట్లను అందజేశారు. మొదటి విడిత శిక్షణలో మండల పరిధిలోని ఆగిర్యాల, ఆయోధ్యాపూర్‌తాండ, భైరంపల్లి, చెర్కుపల్లి, చిన్న ఎల్కిచర్ల, గంగన్నగూడ, కొందుర్గు, లాలాపేట్, లక్ష్మీదేవునిపల్లి, మహాదేవ్‌పూర్, ముట్పూర్ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు శిక్షణా కార్యక్రమానికి హజరయ్యారు. కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మీ అనురాధ, ఎంపివో విజయకుమార్ పాల్, సూపరిండెంట్ గణపతి, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చేనేతకారులకు మరింత చేయూతనివ్వాలి : నమితా కంకారియా

### శ్రీ సత్యసాయిలో జాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన ప్రారంభం



తెలంగాణ బ్యూరో ప్రతినిది : శ్రీనగర్ కాలనీలోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో ఏర్పాటైన లిజాతీయ చేనేత వస్త్ర ప్రదర్శన – 2026లి ను సోషలైట్, ఇన్‌ఫ్లుయెన్సర్ లినమితా కంకారియాలి శనివారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఇక్కడి హాలు లో కొలువుదీరిన చేనేత కారులు వస్త్రోత్పత్తులను ఆమె తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరిగారు. చేనేత ఉత్పత్తులకు నేటికి వన్నె తగ్గలేదని, నేటి తరం యువత కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని నమితా అన్నారు. నిర్వాహకులు లిజయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 25వ తేది వరకు కొనసాగుతున్నలి ప్రదర్శన లో దేశం లోని 14 రాష్ట్రాల నుండి చేనేత కారులు , చేతి పని బృందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 74 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

# ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




షాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21) గ్రామీణ ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ముత్తుట్ ఫైనాన్స్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం షాబాద్ లో ముత్తూట్ ఫైనాన్స్ వారి సహకారంతో స్నేహశ్రియ స్కీమ్లో భాగంగా ఉచిత వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. పేదలకు ఉచితంగా రక్తపోటు, షుగర్ పరీక్ష, కలెస్టాల్, క్రియాటినిన్, యూరిన్ ఆల్బుమిన్, యూరిన్ షుగర్, హెచ్బిఎస్ఏజ్ వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత పేద ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ముత్తూట్ ఫైనాన్స్ ఆద్వర్యంలో ఉచితంగా 7 రకాల రక్త పరీక్షలు చేశామన్నారు. గ్రామీణ పేదలకు ఉచిత వైద్యం అందించడం ద్వారా వారి ఆరోగ్యాన్ని కాపాడటం అన్నారు. షాబాద్ లో వైద్య శిభిరానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ముత్తూట్ ఫైనాన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# మా భూములు మాకు కావాలి

### ఆర్డీవోకు వినతి పత్రం అందించిన తిమ్మాపూర్ రైతులు



కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21) మా భూమి మాకు ఇవ్వండని మా తల్లిదండ్రులు, తాతల పేర్ల మీద 1972 సంవత్సం ంలో అప్పటి ప్రభుత్వం సర్వే నెంబర్ 162, 38 లలో లావణీ పట్టా 567 ఎకరాలలో 20 మంది దళితులకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారు. రాజకీయ పలుకుబడితో కొంతమంది దళితుల పేర్లు తారు మారు చేసి , భూమి కాజేశారనీ తమకు న్యాయం చేయాలని శనివారం కందుకూరు మండలం తిమ్మాపురం గ్రామ దళితులు కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి కీ తమ గోడు వెళ్ళబుచ్చారు. తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంద యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

# మౌలాలి రైల్వే క్వార్టర్స్‌లో చెత్త కుప్పల దహనం

**దుర్గంధం వెదజల్లుతున్న పరిసరాలు** **శ్వాస కోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు**







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలి రైల్వే క్వార్టర్స్ లో ప్రధాన రహదారులకిరువైపులా పారేసిన చెత్తను తగులబెడుతుండటంతో భరించలేని దుర్గంధం వెదజల్లుతుంది. ఎస్ పీ నగర్ , హైదర్ నగర్ ల నుంచి రైల్వే గేటు వరకూ ఇక్కడి ఖాళీ స్థలాలో చెత్తను పారవేస్తున్నారు. అంతే గాకుండా మల్కాజిగిరి
సమీప ప్రాంతాల్లోని చెత్తను, ఇతర వ్యర్థాలను గత కొంత కాలంగా ఇక్కడ తమ ఇష్టానుసారంగా పారవేసి వెళుతున్నారు. జీహెచ్ఎంసీ రోడ్లపై చెత్త కనిపించ వద్దని , ఒక వేళ ఎక్కడైనా చెత్త కుప్పలు కనిపిస్తే, ఆయా మున్సిపాలిటీలలో సంబంధిత అధికారులను అప్పటికప్పుడే సస్పెండ్ చేస్తానని ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
హెచ్చరించారు. ఆ మరుసటి రోజు నుంచే అధికారులు చెత్త తొలగింపుపై దృష్టి సారించినప్పటికి, మౌలాలి రైల్వే క్వార్టర్స్ లోని రోడ్లు కిరువైపులా ఉన్న చెత్తను, ఖాళీ స్థలాలో ఉన్న చెత్తను తరలించ లేకనే గుట్టు చప్పుడు కాకుండా ఎక్కడిక్కడే దహనం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మల్కాజిగిరి , ఎస్ పీ నగర్ ల నుంచి రైల్వే క్వార్టర్స్
మీదుగా అటు ప్రశాంత్ నగర్ , లాలాపేట, నాచారం,తార్నాక, ఇటు ఉప్పరిగూడ, మౌలాలి తదితర ప్రాంతాలకు అనునిత్యం వేలాది మంది తమ వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. చెత్తను తగులబెడుతుండటంతో అటు ఈ మార్గంలో వెళ్ళే వాహనచోధకులు, పాదచారులు, ముఖ్యంగా
ఉదయం, సాయంత్రం వాకింగ్ వచ్చే వాకర్సుట్టంగా అలుముకుంటున్న పొగలు వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అంతే కాకుండా ఈ ప్రధాన రహదారుల కిరువైపులా చెత్త పేరుకు పోయి పరిసరాలు దుర్గంధం వెదజల్లుతుండ టంతో పాటుగా సమీపంలోని మాంసం దుకాణాల యజమానులు తెచ్చి పడేసే మాంసం వ్యర్థాలకు అలవాటు పడిన
వీధి కుక్కలు ఇక్కడ గుంపులు గుంపులుగా ఇక్కడే తిష్టవేస్తూ దారిన వెళ్ళే వారిని కరుస్తూ మరింత భయపెడుతు న్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో వీధి కుక్కల బెడద అధికంగా ఉంటుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎస్ పీ నగర్ గ్రేవ్ యార్డ్ నుంచి రైల్వే గేటు రోడ్డు వరకు
దారి పొడవునా చెత్తచెదారంతో నిండిపోతుండటంతో వరుసగా చెత్తను తగులబెట్టి వెళ్లిపోతున్నారు. దీంతో ఈ రోడ్డుపై వెళ్తున్న వాహన దారులకు పొగలతో ఎదుటి వాహనాలు కనిపించడం లేదు. కుక్కలు ఆహారం కోసం కొట్లాడుకొని రోడ్డు పైకి వచ్చి, వాహనదారులను మరిన్ని ప్రమాదాలకు గురిచేస్తున్నా యి. వివిధ కాలనీలలో ఇళ్ళ నుంచి సేకరించిన చెత్తను పారిశుధ్య సిబ్బందితో పాటు పలువురు తమ ఇళ్ళలోని చెత్తను కవర్లలో తెచ్చి
ఈ రోడ్డు పక్కన పారవేస్తుండటంతో పర్యావరణ సమస్యలు మరింత ఉత్పన్నం అవుతు
న్నాయి. ప్లాస్టిక్, మెడికల్ వ్యర్థాలు ఇక్కడ ఖాళీ స్థలంలో పారవేయడం , వాటిని తగులబెట్టడంతో ఆ
దుర్వాసనతో సమీప కాలనీల వాసులు, వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. అయితే ఇది రైల్వే స్థలమని తమకే మాత్రం సంబంధం లేదని జీహెచ్ ఎంసీ, అధికారులు చేతులు దులుపుకుంటున్నా, చెత్తను పారవేసేది మల్కాజిగిరి మున్సిపల్ పరిధిలోని జీహెచ్ ఎంసీ సిబ్బంది, వివిధ కాలనీల ప్రజలే కాబట్టి, ప్రధాన రహదారులపై చెత్త కుప్పలు తొలగింపు బాధ్యతను జీహెచ్ ఎంసీ తీసుకోవాలని రైల్వే అధికారులు ఇటు వంక కన్నెత్తి చూడటం లేదు. దీంతో పరిసరాల అపరిశుభ్రత, చెత్తను తగుల బెడుతుండటంతో వచ్చే పొగలు, దుర్వాసన కారణంగా అనారోగ్య సమస్యలు తలెత్తుతు న్నాయని ప్రజలు మండిపడుతున్నారు.
ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్త కుప్పలు తొలగింపు, చెత్త దహనంపై ప్రత్యేక దృష్టి సారించి తమ ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినపురం డివిజన్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ నందు నివాసం ఉండే అండాలు రక్త బలహీనతలకు సంబంధించిన పలు సమస్యలతో కొంతకాలంగా బాధపడుతున్నారు. కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 2,10,000(రెండు లక్షల పదివేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు ఓరుగంటి వెంకటేష్,చంద్రశేఖర్ రెడ్డి,మల్లేశ్ గౌడ్,పులివెంకట్,పాండు,చందు యాదవ్ గారు పాల్గొన్నారు.

# సిగ్నల్స్ వద్ద ఇబ్బందులు!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సిగ్నల్స్ ఉన్న లేకున్నా ఒకటే వాహనదారులు ఆగటం లేదని క్రమశిక్షణ లేకుండా వాహనాలు నడుపుతున్నారని తెలురాజ్యం ఫౌండేషన్ వ్యవస్థాపకులుగోపరాజు రవి ఆవేదన వ్యక్తం చేశారు. సిగ్నల్ వద్ద ఘర్షణలు జరుగుతున్నాయని సిగ్నల్స్ వద్ద పర్యవేక్షణ లేదన్నారు.ట్రాఫిక్ పోలీసులు తప్పక ఉండాలని కోరారు. సామాన్య ప్రజలు పాదాచారులు సిగ్నల్స్ వద్ద ముసలివారు రోడ్డు క్రాస్ చేయలేక స్కూల్ పిల్లలు ఆఫీస్ కెళ్లే టైములో రోడ్డు దాటడం గగనం గా మారింది ట్రాఫిక్ పోలీసులు ఉండరనినగరం లో ప్రధాన చౌరస్తాల్లో ఇదే పరిస్థితి అన్నారు.

## ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎసిపి నరేష్ రెడ్డి

**- చెత్త నిల్వలే అగ్నిప్రమాదాలకు కారణం - బాలానగర్‌లో పోలీసుల సమీక్ష**



బాలానగర్, మేజర్ న్యూస్: వేసవి కాలం దృష్ట్యా నగరంలో అగ్నిప్రమాదాల నివారణపై బాలానగర్ పోలీసులు ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టారు. బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, స్వచ్ఛ ఆటో నిర్వాహకులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల నమోదైన పలు అగ్నిప్రమాదాల వెనుక రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారం ప్రధాన కారణమని విశ్లేషించారు. ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని పేర్కొంటూ వారి సేవలను అభినందించారు. స్వచ్ఛ ఆటో నిర్వాహకులు ప్రతిరోజూ నిర్ణీత సమయానికి చెత్త సేకరణ చేపట్టి, ఆలస్యం లేకుండా డంపింగ్ యార్డులకు తరలించాలని ఆదేశించారు.
సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, చెత్త నిల్వల వల్ల అగ్నిప్రమాదాలే కాకుండా దోమల పెరుగుదల, వీధి కుక్కల సంచారం, రోడ్డు ప్రమాదాల ముప్పు పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. "బాధ్యతారాహిత్యంగా రోడ్లపై చెత్త వేస్తున్న వారిపై సమాచారం అందిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. అగ్నిప్రమాదాల రహిత నగర నిర్మాణానికి జీహెచ్ఎంసీపోలీసుల సమన్వయం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏలు నాగరాజు, పాండు, స్వచ్ఛ ఆటో నిర్వాహకులు జి. బాలయ్య, సుంకన్న, పెద్దయ్య, రామాంజి, సూరి, సుధా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన రంగారెడ్డి జిల్లా ఉద్యమకారులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర రంగారెడ్డి జిల్లా ఉద్యమకారులు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ఉద్యమకారుల జేఏసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం లను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ ఉద్యమకారుల అంశం రాజ్యసభలో ఆమోదం తెలిపిన రోజు సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు వారి ఇరువురి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి ఆనంద్, జెనిగె విష్ణువర్ధన్, ,కారింగుల నరేందర్ గౌడ్ , కొంతం యాదిరెడ్డి, నక్క జంగయ్య గౌడ్ జొరక రాము ముదిరాజ్ ,జానకి రెడ్డి, మాదాసు శ్రీనివాస్, పెద్ద ఎత్తున ఉద్యమకారులు పాల్గొనడం జరిగింది.

**IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATHNAGAR**
**O.S. NO. 97 OF 2026**
BETWEEN:
**1) SRI. KAMMILI NARAYANA RAO,** S/o. Late Kammili Jagannath Rao, A/a 80 years, Occ: Retired Govt Employee, Aadhaar No. 891397736352.
**2) SRI. KAMMILI PHANEESHWAR,** S/o. Kammili Narayana Rao, A/a 47 years, Occ: Pvt Employee, Aadhaar No. 817853266622. (Both are resident of H. No. 6-3-1954, Q NO C-449, NGO'S Colony, Near Huda Park, Vanasthalipuram, Hayathnagar, Ranga Reddy, Telangana-500070).
...PLAINTIFFS
**AND**
**1) The Tahsildhar Officer,** Hayathnagar, Ranga Reddy District.
**2) All Concerned** ...DEFENDANTS
Whereas the Plaintiffs above named field the case against the Defendants herein under to declare the Plaintiffs as the Legal Heir of the Deceased Late Smt Kammili Geetha Kumari, W/o. Sri Kammili Narayana Rao, who died intestate on 07/11/2025 at H. No. 6-3-1954, Anand Nagar, Nagole, Hayathnagar., and their residence at H. No. 6-3-1954, Q NO C-449, NGO'S Colony, Near Huda Park, Vanasthalipuram, Hayathnagar, Ranga Reddy, Telangana-500070., and the same was posted to **13/03/2026**. The **"ALL CONCERN"** are therefore directed to appear before the above court either in person or through your pleader with your defense if any at 10.30 AM on the above said date, failing which the above suit will be heard and determined ex-parte.
**(BY ORDER OF THE HON'BLE COURT)**
**M/s. N. PRABHAT, Advocates,**
O/o. Flat No. 203, D. No 1-424 to 426, Sai Plaza, Mettuguda, Sec'bad – 500017. Cell No. 9885041402.
COUNSEL FOR PLAINTIFFS

**COURT NOTICE**
**IN THE COURT OF THE HON'BLE, I ADDL. SENIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR**
O.S. No. 51 of 2026
Between:
Smt. Kamdadi Lakshmamma and others ...Plaintiffs
And
1) The Tahsildar, Hayathnagar Mandal, At. Hayathnagar, Ranga Reddy District
2) All concerned ... Defendants
To
All concerned ... Defendant No. 2
Take notice that the above-named Plaintiffs have filed the above suit against the defendants for declaration to declare them as the legal heirs and successors of Late Kandadi Ram Reddy S/o. Ranga Reddy who died on 01-02-2024, in respect of suit schedule property and the said case is posted on 13-03-2026 at 10.30 A.M. for appearance. If anybody having any objection in any manner may appear before the above said court on the said date and time mentioned above failing which the matter will be decided on merits.
**SCHEDULE OF PROPERTY**
All that part and parcel of Plot Nos. 53 admeasuring 230 Sq. yds, or equivalent to 192.28 Sq. mtrs., in Sy.No.275 and 290, in Arunodaya nagar Colony, situated at Bagh Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, R.R.District, under Ward No.4, Block No.13 of GHMC, L.B.Nagar Circle and bounded by: North : 25 ft. Wide Road., South : Plot No. 59. East :Plot No. 52. West :Plot No. 54.
//BY ORDER OF THE COURT//
**G. JAGADEESH,** Advocates
M.No.9505864025

# చేనేత వస్త్రాలను ఆదరిద్దాం - కళాకారులకు చేయూతనిద్దాం

### నాణ్యమైన వస్త్రాలు - హస్త కళాకృతులు ఉత్పత్తి ధరలకే అందుబాటులో

### ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారతదేశ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన చేనేత వస్త్రాలు - హస్త కళలను ఆదరించడం ద్వారా కళాకారులకు చేయూతనందించాల్సిన అవసరం ఉందని ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ మేళా (ఎగ్జిబిషన్ ) చైర్మన్ అక్బర్ అలీ, కార్యదర్శి గంగాధర్‌లు పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చేనేత కళాకారులు, హస్త కళల నిపుణులు తమ చేతుల మీదుగా తయారు చేసిన వస్తువులను ఉత్పత్తి ధరలకు వినియోగదారులకు అందించాలనే సంకల్పంతో ఎగ్జిబిషన్‌లో తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తారని వారు తెలిపారు. అందులో భాగంగానే వనస్థలిపురం కమ్యూనిటీ గ్రౌండ్‌లో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశామని కళాకారులు సందర్శించి తమకు నచ్చిన, మెచ్చిన చేనేత వస్త్రాలు, హస్త కళలను కొనుగోలు చేయాలని వారు కోరారు. ఉత్పత్తి ధరలకే నాణ్యమైన వస్త్రాలు, వస్తువులు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ఎగ్జిబిషన్‌లో మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి శారీస్, భాగల్‌పూర్ శారీస్, డిజైనరీ శారీస్, కాంతావర్క్ శారీస్, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కలంకారీ శారీస్, బెంగాల కాటన్ శారీస్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనరీ బ్లౌజెస్, లక్నో చికెన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్ గ్రామ్‌గోల్డ్ జ్యువెల్లరీ, జైపూర్ బెడ్ షీట్స్, కొండపల్లి బొమ్మలు తదితర అందమైన, ఆకర్షణీయమైన వస్తువులు అందుబాటులో ఉన్నాయని కాలనీల



వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా అక్బర్ అలీ, గంగాధర్‌లు విజ్ఞప్తి చేశారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డ్-2026కు దరఖాస్తుల ఆహ్వానం-సహాయ సంచాలకులు వి. ఇందిర

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్టు,7వ తేదిని "జాతీయ చేనేత దినోత్సవం"గా జరుపుకుంటున్న నేపధ్యంలో" శ్రీకొండా లక్ష్మన్ బాపూజీ" పేరుమీద అందించే అవార్డుకై చేనేత కళాకారులు,డిజైనింగ్ వృత్తిలో నైపుణ్య కంలిగిన చేనేత కళాకారులనుంచి 2026 సంవత్సరానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు వి. ఇందిర ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో విజేతలైన చేనేత కళాకారులకు రూ. 25వేల నగదు పురస్కారం,ప్రశంసా పత్రం, మెమోంటోపాటుగా శాలువాతో ఘనంగా సత్కరించబడుతుందన్నారు.

దరఖాస్తు చేసుకునే కళాకారులు ఈకింద తెలిపిన చేనేత రకముల్లో తగిన నైపుణ్యం కలిగి ఉండాలన్నారు. 1. పోచంపల్లి ఇక్కత్,గద్వాల చీరలు,నారాయణపేట చీరలు,డ గ్రీస్,జనరల్ వెరైటీస్ కలవన్నారు. ఈ అవార్డుకోసం దరఖాస్తు చేసుకోనుటకు ఈ కింద అర్హతలు కలిగి ఉండాలన్నారు. వీవింగ్ కేటగిరి కింద చేనేత వృత్తిలో అత్యంత నైపుణ్యం కలగి ఉండి ,31-12-2025నాటికి 30 సంవత్సరాల వయసు దాటి ఉండాలన్నారు. చేనేత వృత్తిలో 10 సంవత్సరాలకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలని, డిజైనింగ్ కేటగిరి కింద డిజైనర్ వయస్సు తేది 31-12-2026 నాటికి 20సంవత్సరాల వయస్సు దాటి ఉండాలని, డిజైనింగ్‌లో 5సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలన్నారు. స్వీకరించిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గారిచే రాష్ట్ర స్థాయి కమిటీవారికి ప్రతిపాదనలు పంపబడుతుందన్నారు. అర్హులైన చేనేత కార్మికులు,సహాయ సంచాలకులు,చేనేత ,జౌళి శాఖ హైదరాబాద్‌లోగల తమ కార్యాలయంను సంప్రదించి దరఖాస్తులను పొంది,అట్టి దరఖాస్తుతోపాటు వారు తయారుచేసిన పూర్తి వస్త్రములనుకూడా తమ కార్యాలయానికి సమర్పించాలన్నారు. దరఖాస్తుల సమర్పణకు మార్చి నెల 31వ తేదిలోగా అందజేయాలన్నారు.

# ఆది కవి పంపన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి

### మహారాష్ట్ర పూర్వ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 21 : అద్భుతమైన సాహిత్య సృష్టి చేసి, తన చివరి ఘడియలన్ని తన జన్మస్థలమైన బోధన్ లోనే గడిపిన, నికార్సైన నిజమైన తెలంగాణ బిడ్డ పంపన అని ఆయన విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించి తెలంగాణ సాహిత్యానికి నీరాజనం అర్పించాలని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు అన్నారు. పదకొండు వందల సంవత్సరాల క్రితమే "విక్రమార్జున విజయం" పేరిట ఒక చక్కని కావ్యాన్ని రాసిన పంపన గ్రంథాన్ని ఇప్పటివరకు ఎవరూ తెలుగులో అనువదించ లేక పోయారని, తెలుగు సాహిత్య చరిత్రలో ఖాళీగా మిగిలిన ఆ శూన్యాన్ని అక్షరయాన్ వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మి చొరవతో భాషా పండితుడు, ప్రముఖ సాహితీవేత్త జోస్యుల సదానంద శాస్త్రి దాదాపు నాలుగేళ్ల శ్రమకోర్చి ఈ గ్రంథాన్ని తెలుగులో మనకు అందించారని తెలుగు సాహిత్యానికి, చరిత్రకు గొప్ప చేర్పు అవుతుందని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. "అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ" సందర్భంగా అక్షర్ యాన్ , అభిజ్ఞ భారత్ , సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో బిపిఆర్ విఠల్ ఆడిటోరియంలో జరిగిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని గ్రంథాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. మాతృభాషని మరచిపోతే మనుగడ ఉండదని పేర్కొన్నారు . తెలంగాణ ప్రాంతం వందలాది సంవత్సరాల నుంచి అన్ని భాషలకు, అన్ని ప్రాంతాల వారికి నిలయంగా ఉందన్నారు . అక్షరయాన్ వ్యవస్థాపకురాలు అయినంపూడి శ్రీలక్ష్మి అధ్యక్షతలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. మాతృ భూమి, మాతృదేశం, మాతృభాష మూడూ ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరికీ నిత్య స్ఫూర్తి ప్రదాతలనీ, బోధన్ లో పంపన నడయాడిన నేలలో పుట్టిన తాను తన జన్మభూమికి సాహిత్యపరంగా ఏదో చేయాలనే తపనతో ఈ బృహత్ గ్రంథాన్ని అనువదింపజేయాలనే సంకల్పం ఏర్పడినట్టు ఆమె వివరించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. తెలుగు సాహిత్య చరిత్రలో తెలంగాణ పాత్ర అనన్య సామాన్యమైందని వేర్వేరు కారణాల వల్ల తెలంగాణ సాహితీవేత్తలు చేసిన కృషి, అందించిన పురోగతి అంతగా రికార్డు కాకపోవడం శోచనీయమన్నారు. తెలంగాణ సాహిత్య చరిత్ర యుగ విభజనని పంపన ప్రాతిపదికగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం డాక్టర్ మామిడి హరికృష్ణ కు స్వర్ణ కంకణ ధారణ చేసి, మహాకవి పంపన జాతీయ పురస్కారాన్ని ప్రధానం చేశారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సంబరాలలో భాగంగా అక్షరయాన్ తెలుగు విమెన్ రైటర్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలుఅయినంపూడి శ్రీలక్ష్మి , అభిజ్ఞ భారత్ ఆర్గనైజేషన్ డా. దుంపా శ్రీదేవి, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్ రాణి నల్లమోతు ను సత్కరించారు. కార్యక్రమంలో విక్రమార్జున విజయం గ్రంథ అనువాదం చేసిన జోస్యుల సదానంద శాస్త్రి , పండితులు గణేష్ , హంప నాగరాజు, సుబ్రహ్మణ్యం కెందోళె తదితరులు పాల్గొన్నారు.




# శ్రీనగర్ కాలనీ 'కౌర్స్ చాలెంజర్స్' ఘనత పార్లమెంట్ మహిళా క్రికెట్ కప్ కైవసం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ఖేలో ఇండియా స్ఫూర్తితో నిర్వహిస్తున్న 'సంసద్ ఖేల్ మహోత్సవ్' లో శ్రీనగర్ కాలనీ డివిజన్ మహిళా జట్టు సత్తా చాటింది. ఉత్కంఠభరితంగా సాగిన పార్లమెంట్ మహిళా క్రికెట్ కప్ టోర్నమెంట్‌లో శ్రీనగర్ కాలనీ 'కౌర్స్ చాలెంజర్స్' జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసి ఛాంపియన్లుగా నిలిచింది. కేంద్ర మంత్రి చేతుల మీదుగా పురస్కారం: విజేతలుగా నిలిచిన కౌర్స్ చాలెంజర్స్ జట్టుకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ట్రోఫీని అందజేశారు. శ్రీనగర్ కాలనీ డివిజన్ అధ్యక్షురాలు గారపాటి అనంతలక్ష్మి నేతృత్వంలోని మహిళా జట్టు సభ్యులు మంత్రి చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక కప్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, క్రీడల్లో మహిళలు రాణించడం శుభపరిణామమని, గృహిణులు, ఉద్యోగినులు తమ దైనందిన జీవితంలో క్రీడలను భాగం చేసుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఉత్సాహంగా సాగిన టోర్నీ: హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి అనేక జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. అయితే, మొదటి నుండి పట్టుదలగా ఆడిన శ్రీనగర్ కాలనీ మహిళలు, ఫైనల్లో తమ ఆల్ రౌండ్ ప్రదర్శనతో ప్రత్యర్థి జట్టును చిత్తు చేసి విజేతగా నిలిచారు. శ్రీనగర్ కాలనీలో సంబరాలు: తమ డివిజన్ జట్టు రాష్ట్ర స్థాయి వేదికపై విజయం సాధించడం పట్ల శ్రీనగర్ కాలనీ నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించిన గారపాటి అనంతలక్ష్మి గారిని మరియు టీమ్ సభ్యులను స్థానిక నాయకులు, ప్రజలు అభినందనలతో ముంచెత్తుతున్నారు. ముఖ్య అతిథుల ప్రసంగం: "మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడమే సంసద్ ఖేల్ మహోత్సవ్ ప్రధాన ఉద్దేశ్యం. ఈరోజు గెలిచిన కౌర్స్ చాలెంజర్స్ జట్టు మరెందరో మహిళలకు స్ఫూర్తిదాయకం" అని నిర్వాహకులు పేర్కొన్నారు.

## ఎల్బీనగర్ చేరుకున్న భౌద్ద బిక్షవుల పాదయాత్ర

- పాదాయత్రకు స్వాగతం పలికిన బౌద్ద మహాసభ, అంబేద్కర్ ఉత్సవ కమిటీ
- హస్తినాపురం సెంట్రల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించిన బౌద్ద బిక్షవులు
- భౌద్ద ధర్మం - ఆధునిక ప్రపంచానికి అవసరమైన తత్వం
- చెన్నోజు శ్రీనివాసులు




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబౌద్ధ ధర్మం ఆధునిక ప్రపంచానికి అవసరమైన తత్వం అని సామాజిక కార్యకర్త చెన్నోజు శ్రీనివాసులు అన్నారు. బౌద్ధ ధమ్మం ఆధునిక ప్రపంచానికి అవసరమైన తత్వం - అణుయుద్ధాల భయం, ఆర్థిక అసమానతలు, జాతి - వర్గ వివక్షల మధ్య నలిగిపోతున్న నేటి ప్రపంచానికి బుద్ధ దర్శనం ఒక్కటే స్థిరమైన ఆధారం అని అంబేద్కర్ భావించారని ఆయన గుర్తు చేశారు. కర్నాటిక రాష్టం గుల్బర్గా బౌద్ధ క్షేత్రం నుండి నాగార్జున సాగర్ బౌద్ధ క్షేత్రం ( తెలంగాణ రాష్ట్రం ) వరకు 450 కిలో మీటర్ల పాదయాత్రలో భాగంగా వివిధ దేశాల బౌద్ధ భిక్షవులు, బౌద్దిస్టులు, అంబేద్కరిస్టులు, బహుజన వాదులు వందల సంఖ్యలో పాల్గొని ప్రపంచ బౌద్ధ దమ్మ శాంతి యాత్రకు మద్దతు పలికారు. శనివారం మధ్యాహ్నం పాదయాత్ర వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం చౌరస్తాకు చేరుకున్న సందర్భంగా డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బౌద్ధ బిక్షవులు పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం చెన్నోజు శ్రీనివాసులు మాట్లాడుతూ బుద్దుని ఆలోచనలు వ్యక్తిగత నైతికతకే పరిమితం కాకుండా సామాజిక న్యాయం, అంతర్జాతీయ శాంతి వరకు విస్తరిస్తాయన్నారు. అందుకే బౌద్ధ దమ్మం ఎంత విస్తృతంగా వ్యాపిస్తే ప్రపంచం అంతగా యుద్దాలకు దూరమై మానవీయ విలువలకు దగ్గరవుతుందని అంబేద్కర్ ఆనాడే చెప్పాడని చెన్నోజు గుర్తు చేశారు. ఈ యాత్రకు హస్తినాపురంలో భారతీయ బౌద్ధ మహాసభ తెలంగాణ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఉత్సవ కమిటి ఆతిధ్యం ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చెన్నోజు శ్రీనివాసులు, పరంధాములు, గోరేటి గణేష్, నూకల నరసింహ, చేపూరి శంకర్, సాయికుమార్, బొట్టు రమేష్, తాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

## మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. తెలంగా ణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన స్కీం కింద 50 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటుగా, రేవంతన్నా కా సహారా.. మిస్కిన్ కే లియే పథకం కింద ఫకీర్, దూదేకుల వర్గాలకు (ఒక్కొక్కరికి లక్ష రూపాయలతో) మంజూరైన మోపెడ్ లను శనివారం మైనంపల్లి హన్మంత రావు చేతులు మీదుగా వాటిని లబ్ధిదారుల కు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల ఆర్థికాభివృద్ధికి పెద్ద పీట వేస్తుం దని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలనలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను దశల వారీగా అమలు చేస్తుందని తెలిపారు. పదేళ్ళ బీఆర్ఎస్ ప్రభుత్వ పీడకల నుంచి రాష్ట్ర ప్రజలకు విముక్తి లభించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ రెండు సంవత్సరా ల ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ ఫలాలను దరి చేరుస్తుం దని అర్హులైన వారందరూ వీటిని సద్వినియో గం చేసుకోవాలని మైనంపల్లి పిలుపునిచ్చా రు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ వాటిపై విస్తృత ప్రచారం చేపట్టాలని, ఎప్పటికప్పుడు ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్ధ వంతంగా తిప్పికొట్టా లని మైనంపల్లి హన్మం తరావు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, జితేంద్రనాథ్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షుడు తుమ్మట్ల వెంక టేష్ యాదవ్, నాయకులు గుండా నిరంజన్ జిఎన్ వీ సతీష్ కుమార్, సయ్యద్ మబ్బు, ఫరీద్, మహమ్మద్ యూసఫ్, వైనాల ప్రవీణ్ రాందాస్ సంతోష్ ముదిరాజ్, శ్రీరామ్ యాద వ్, పివి సత్య నారాయణ, మిర్యాల రామ చందర్, ఇస్తారీ, నాగరాజు, సిరిగిరి రాజు, వేణునాయుడు, ఆశ, పుష్పలత, కన్నా, ప్రసాద్ యాదవ్, శంకర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :లింగోజిగూడ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి , ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ పరమేశ్వర్ రెడ్డి తో కలిసి మల్కాజ్గిరి మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ వినయ్ కృష్ణ రెడ్డి ని తార్నాక లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సమావేశంలో లింగోజిగూడ డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా రోడ్లు, స్ట్రీట్ లైట్స్, పారిశుధ్యం మరియు ఇతర మౌలిక వసతులపై చర్చించారు.

అదే విధంగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ని కోరారు.ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందేలా సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# జగద్గిరిగుట్టలో మెగా ఉచిత వైద్య శిబిరం 300 మందికి పరీక్షలు, మందుల పంపిణీ





కూకట్ పల్లి మేజర్ న్యూస్, : రాజీవ్ గృహకల్పలోని సంస్కృతి పాఠశాల ఆవరణలో నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో, మల్లారెడ్డి హాస్పిటల్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా వివేకానంద మాట్లాడుతూ, నిరుపేదలు అధికంగా నివసించే జగద్గిరిగుట్ట ప్రాంతంలో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో అవసరమన్నారు. శిబిరం నిర్వహణలో భాగస్వాములైన సంస్కృతి పాఠశాల యాజమాన్యం, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యుల బృందం, లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఉచిత వైద్య శిబిరాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిబిరంలో సుమారు 300 మందికి సాధారణ, కంటి, దంత, గుండె సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా సుమారు 350 మంది విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగన్, స్కూల్ కరస్పాండెంట్ గడ్డమీది బాలరాజు, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ అధ్యక్షులు బి. ఆంజనేయులు, చల్లా శ్రీనివాస్ రెడ్డి, వినోద్ జాదవ్, సిహెచ్. నరసింహులు, ఎస్.ఆర్. భాషా, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల పేరుతో హాల్ టికెట్లు ఆపితే కాలేజీల ముట్టడి : కుమార్ యాదవ్ హెచ్చరిక



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఇంటర్మీ డియట్ పరీక్షల సందర్భంగా ఫీజుల బకాయిల పేరుతో హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీలపై బిజెపి యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పరీక్షల సమయానికే ఫీజులు చెల్లించలేదని హాల్ టికెట్లు నిలిపివేయడం అన్యాయమని అన్నారు. ఇటువంటి చర్యలు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడటమేనని విమర్శించారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేట్ కాలేజీలలో ఫీజుల దోపిడి రోజురోజుకు పెరుగుతున్నా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు. హాల్ టికెట్ల విషయంలో కాలేజీలు వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

# నిరంతర అధ్యయనంతోనే విజయాలు సొంతమవుతాయి

### మూట్ ట్రిబ్యునల్ పోటీల్లో ఐటిఏటి వైస్ ప్రెసిడెంట్ విజయ్ పాల్ రావు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిరంతర అధ్యయనంతో పాటు సబ్జెక్ట్ పూర్తి స్థాయిలో అవగాహన ఉన్నప్పుడే జీవితంలో విజయం స్వంతం అవుతుందని హైదరాబాద్ జోన్ ఇన్కమ్ టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్(ఐటిఏటి) వైస్ ప్రెసిడెంట్ విజయ్ పాల్ రావు అన్నారు. హైదరాబాద్ బిర్లా ప్లానిటోరియంలోని భాస్కర ఆడిటోరియంలో శనివారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ మూట్ ట్రిబ్యునల్ పోటీల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ పాల్ రావు మాట్లాడుతూ సిఎ, న్యాయవాది వృత్తిలో రాణించాలంటే అదృష్టం కంటే హార్డ్ వర్క్ ముఖ్యమని అన్నారు. ఏదైనా విషయంపై పూర్తి పట్టు సాధించినప్పుడే, గెలుపు సులభం అవుతుందని చెప్పారు. సీనియర్ల సలహాలు తీసుకుంటూ నిత్య విద్యార్థిలా మెదిలినపుడే వృత్తిలో నైపుణ్యం సాధించి, జీవితాంతం వృత్తిలో రాణించగలమన్నారు. న్యాయమూర్తి ముందు వాదనలు వినిపించే సమయంలో తమదైన శైలిలో విషయ పరిజ్ఞానంతో బదులు చెప్పినప్పుడే విజయం సాధించవచ్చని విజయ్ పాల్ రావు తెలిపారు. తెలంగాణ ? ఏ పి టాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు సిఎ చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ ఈ కార్యక్రమం యువ చార్టెర్డ్ అకౌంటెంట్స్, న్యాయవాదులు తమ వృత్తి పట్ల అవగాహన పెంపొందించుకునేందుకు దోహదపడుతుందన్నారు. ట్రిబ్యునల్ ఎలాగైతే వాదనలు వినిపిస్తారో అలా ఒక సభను నెలకొల్పి, సీనియర్ ట్రిబ్యునల్ సభ్యుల ముందు కొన్ని టీంలను ఏర్పాటు చేసి పలు కేసులపై చర్చలు, అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమానికి యువ చార్టెర్డ్ అకౌంటెంట్స్(సిఎ), న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై, పోటీల్లో పాల్గొని తమ తమ వృత్తిలో ఉండే విషయాలపై చర్చించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి టాక్స్ బార్ అసోసియేషన్ బహుమతులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఐటిఏటి హైదరాబాద్ బెంచ్ అకౌంట్ మెంబర్లు మంజునాథ జి, మధుసూధన్ సవిదా, జ్యూడిషీయల్ మెంబర్ రావిష్ సూద్ హాజరయ్యారు. అలాగే మూట్ ట్రిబ్యునల్ పోటీల న్యాయ నిర్ణేతలుగా ఐటిఏటి హైదరాబాద్ జోన్ ఉపాధ్యక్షులు డి. మన్మోహన్, ఐటిఏటి మాజీ అకౌంట్ మెంబర్ బి.రామకోటయ్య, అసోసియేషన్ కార్యదర్శి అశిష్ జోషి, కోశాధికారి సోమశేఖర్ నెమ్మని, చైర్మన్ అమ్రిత్ కుమార్ కోట, కన్వీనర్ పంకజ్ సంచేటి, కో కన్వీనర్లు లీల కృష్ణమోహన్ కోట, ప్రవళిక వేముల వ్యవహరించారు.

# ప్రజాసేవలో మాజీ కార్పొరేటర్ ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మాజీ అయిన ప్రజాసేవకు, ప్రజలకు దూరం కానీ హిమాయత్ నగర్ మాజీ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్. డివిజన్లోని స్ట్రీట్ నెంబర్ 6 ,7, 8లలో విద్యుత్ అధికారులు కొన్ని రోజుల క్రితం చెట్ల కొమ్మలను నరికి తొలగించడం మరిచారు. దీంతో మాజీ కార్పొరేటర్ సూచన మేరకు, సీనియర్ నాయకులు రామన్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి శనివారం చెట్లను తొలగించారు. అంతేకాకుండా డివిజన్లోని మిగిలిన ప్రాంతాలలో నరికిన చెట్లను సైతం రోజువారిలో భాగంగా తొలగించాలని ఆయన అధికారులకు సూచించారు.

# అగ్నిప్రమాదాల నివారణ సమీక్షా సమావేశం

## చెత్త నిల్వలే అగ్నిప్రమాదాలకు కారణం ఏసీపీ నరేష్ రెడ్డి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో నగరంలో పెరుగుతున్న అగ్నిప్రమాదాల నివారణే లక్ష్యంగా బాలానగర్ పోలీసులు అప్రమత్తమయ్యారు. శనివారం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నర్సింహా రాజు ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ సిబ్బంది మరియు స్వచ్ఛ ఆటో నిర్వాహకులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల చోటుచేసుకున్న పలు అగ్నిప్రమాదాలకు రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తాచెదారమే ప్రధాన కారణమని ఏసీపీ విశ్లేషించారు. దేశ సరిహద్దుల్లో సైనికులు ఎలాగైతే రక్షణ కల్పిస్తారో, ప్రజారోగ్యాన్ని కాపాడటంలో పారిశుధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి పోరాడుతున్నారని వారి సేవలను కొనియాడారు. స్వచ్ఛ ఆటో నిర్వాహకులు ప్రతిరోజూ నిర్ణీత సమయానికి చెత్తను సేకరించి, వెంటనే డంపింగ్ యార్డులకు తరలించాలని ఆదేశించారు. అనంతరం సమావేశంలో సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ, రోడ్లపై చెత్త పేరుకుపోవడం వల్ల కేవలం అగ్నిప్రమాదాలే కాకుండా, దోమల బెడద, వీధి కుక్కల సమస్యలు, రోడ్డు ప్రమాదాలు కూడా సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరైనా బాధ్యతారాహిత్యంగా రోడ్లపై చెత్త వేస్తే వారి వివరాలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి. అగ్నిప్రమాదాల రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు పారిశుధ్య కార్మికులు, పోలీసులు సమన్వయంతో పనిచేయాలి. అని సీఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఎస్ఎఫ్ఏలు నాగరాజు, పాండు, స్వచ్ఛ ఆటో నిర్వాహకులు జి. బాలయ్య, సుంకన్న, పెద్దయ్య, రామాంజి, సూరి, సుధా తదితరులు పాల్గొన్నారు.

# మాలల పంతం ... కాంగ్రెస్ అంతం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దళిత వర్గీకరణ చేసి మాలలకు తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ అంతమే మాలల పంతమని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నేతలు అన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ నేతలు చెరుకు రామచందర్, మందాల భాస్కర్ ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. ఈనెల 28న జరిగే క్యాబినెట్ సమావేశంలో వర్గీకరణ చట్టంపై పున సమీక్ష జరపాలని కోరారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో దీనిపై చర్చించాలని సూచించారు. రేవంత్ రెడ్డి మాలల వ్యతిరేకగా మారారని విమర్శించారు. రోస్టర్ పాయింట్లతో ఉద్యోగం నోటిఫికేషన్లలో మాలలకు 150 మార్కులు వచ్చిన ఉద్యోగాలు రావడం లేదని ఆవేదన చెందారు. రోస్టర్ పాయింట్ల లో మార్పులు చేసి, తమకు న్యాయం చేయాలని కోరారు. లేకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి తప్పదని వారు హెచ్చరించారు.

# అరవింద రావు సంస్కృతంలో విలక్షణ విద్వాంసులు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మనం ఇష్టపడేది కాకుండా మనకు శ్రేయస్సు కలిగించేది ప్రధానమనేది ఉపనిషత్ వాక్యమని సంస్కృత అకాడమీ సంచాలకుడు ఆచార్య పెన్నా మధుసూదన్ అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యం లో శనివారం డాక్టర్ దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పూర్వ డిజిపి, ప్రముఖ సంస్కృత విద్వాంసుడు కె. అరవింద రావుకు విద్యాలంకార ముదిగంటి గోపాలరెడ్డి పురస్కారం ప్రదానం చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధుసూదన్ మాట్లాడుతూ సంస్కృత భాష మనల్ని సంస్కరించేదని అన్నారు. ముదిగంటి గోపాల్ రెడ్డి బహుభాషా కోవిదులు, సంస్కృతానికి విశేషమైన సేవలు అందించారని తెలిపారు.పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి మాట్లాడుతూ ముదిగంటి గోపాల రెడ్డి గురుకుల పద్ధతిలో సంస్కృత భాషా సాహిత్యాలను లోతుగా అధ్యయనం చేయడమే కాకుండా ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖ అధ్యక్షులుగా, పరిశోధకులుగా అందించిన సేవలు తెలంగాణకు గర్వకారణమని అన్నారు. గోపాల్ రెడ్డి పురస్కారం అందుకున్న కె.అరవింద రావు సంస్కృతంలో నిక్షిప్తమై ఉన్న భారతీయ సాంస్కృతిక సంపదను గురించి రచనల ద్వారా, ప్రసంగాల ద్వారా ఆధునికులకు అందిస్తున్నారని తెలిపారు. గోపాలరెడ్డి సతీమణి, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ముదిగంటి సుజాతా రెడ్డి ఆత్మీయ అతిథిగా పాల్గొని గోపాల రెడ్డి సంస్కృత వాంగ్మయానికి చేసిన సేవలను గురించి వివరించారు. పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.చెన్నయ్య స్వాగతోపన్యాసం చేస్తూ సుజాతా రెడ్డి నెలకొల్పిన ఎండోమెంట్ నుంచి ప్రత్యేక సంస్కృత వాంగ్మయ రంగంలో విశిష్ట సేవలు అందించిన వారికి పురస్కారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాచ్య కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మానాయక్ కూడా పాల్గొన్నారు. పురస్కార స్వీకర్త అరవింద రావు భారతీయ విజ్ఞానం సంస్కృతి పరిరక్షణ అనే అంశంపై ప్రత్యేక ప్రసంగం చేశారు.

# విజేత హిమాయత్ నగర్ ..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పీఎం సంసద్ కే మహోత్సవ క్రీడాకాప్ ను సికింద్రాబాద్ పార్లమెంట్ కు చెందిన హిమాయత్ నగర్ టీం గెల్చుకున్నట్లుగా టీం సభ్యులు తెలిపారు

# వనస్థలిపురంలో రెప్కో హోం ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభం



వనస్థలిపురం : గత 25 సంవత్సరాలుగా గృహ రుణాల విషయంలో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని రెప్కో హోం ఫైనాన్స్ జనరల్ మేనేజర్ యం. సెల్వ కుమరస్వామి అన్నారు. రెప్కో బ్యాంక్ అనుబంధ సంస్థ రెప్కో హోం ఫైనాన్స్ లిమిటెడ్ హైదరాబాద్ రీజియన్ 13వ బ్రాంచ్‌ను శుక్రవారం వనస్థలిపురంలో ప్రారంభించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో రెప్కో హోం ఫైనాన్స్ ముందంజలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ డెవలప్‌మెంట్ మేనేజర్లు చింత శ్రీధర్, జి. అశోక్‌కుమార్, వనస్థలిపురం బ్రాంచ్ మేనేజర్ అర్దం అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అందుకున్న చాముండేశ్వరి మహర్షి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని విశ్వశాంతి ఉపాసకులు ప్రపంచ మానవాళి కోసం నిరంతరం కృషిచేస్తున్న శ్రీ శ్రీ చాముండేశ్వరి అమ్మవారి పీఠాధిపతి శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షులు వండర్ బుక్ ఆఫ్ ఓల్డ్స్ రికార్డ్స్ లో నమోదైన పత్రాలను అందుకున్నారు. దివ్య కరములచే పంచభూత శాంతికై అభిషేకాల్లో కోట్లాది జపంకు తర్పణలు, క్షీరాభిషేకాలు, పంచాక్షరి మంత్ర జపాలు నిర్వహించినందుకుగాను వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ సంస్థ, భారతదేశం ప్రతినిధులు బింగి నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శాసనమండలి సభ్యులు దాసోజు శ్రవణ్ కుమార్,రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జెడి లక్ష్మీ నారాయణ ప్రముఖుల సమక్షంలో శంభో స్వయంభో వేదికపై అందజేయడం జరిగిందని శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి ఇలాంటి అద్భుతమైన కార్య క్రమం నిర్వహించడం అభినంద నీయమన్నారు. దేశసంక్షేమం, ప్రపంచ మానవాళి సంక్షేమం కోసం, అందరిని సంక్షోభాల నుంచి సంక్షేమం వైపు నడిపించాలని దేవదేవుడైన ఆ శివ భగవానున్ని నామాన్ని స్మరిస్తూ అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణం నిర్వహించడం హర్షా నీయమన్నారు.ఈ కార్యక్రమంలో పీఠం ప్రతినిధులు తారక్ దీపక్, ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర ప్రముఖ సోషల్ వర్కర్లు చిన్న శ్రీశైలం యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవ ప్రతి ఒక్కరు విధిగా పాటించాలి

## అనాథలు, పేదలకు సేవలందించడంలో సంతృప్తి ఉంటుంది

## కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసమాజ సేవ ప్రతి ఒక్కరు విధిగా భావించాల్సిన అవసరం ఉందని కృష్ణ గోపాల్ సేవా సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ ఆకాంక్షించారు. సేవా సమితి నిత్య సేవా కార్యక్రమంలో భాగంగా శనివారం నిరుపేద పిల్లలకు అల్పాహారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సుమారు 250 మంది పిల్లలకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కపిల్‌కుమార్ అగర్వాల్, కార్యవర్గ సభ్యులు సిద్ధార్ద్ పాల్కం, దోమ లపల్లి సునీల్, కాపా సతీష్, సునీల్‌దారాడే, సంజయ్ ధన్నావత్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల మన్ననలే వ్యాపార అభివృద్ధికి పునాది: ఎన్. శ్రీనివాసరావు




కూకట్‌పల్లి, మేజర్ న్యూస్: వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే వ్యాపారాలు స్థిరమైన అభివృద్ధి సాధిస్తాయని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్. శ్రీనివాసరావు (చిన్న తులసి) అన్నారు. కూకట్‌పల్లికి చెందిన నిరుద్యోగ యువకుడు వెంకటేష్ నూతనంగా ప్రారంభించిన "చాయ్ బస్టర్ బేకరీ"ను ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, స్వయం ఉపాధి దిశగా యువత ముందడుగు వేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలపై మాత్రమే ఆధారపడకుండా యువకులు వ్యాపారాలు, నైపుణ్యాధారిత ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. నాణ్యమైన సేవలు, వినియోగదారుల నమ్మకం వ్యాపార విజయానికి కీలకమని పేర్కొన్నారు.

# ఆశా కార్మికుల కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలి

**ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి డిమాండ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో పనిచేయుచున్న ఆశా కార్మికులకు కనీస వేతనం రూ .18 వేలు ఇవ్వాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ హెచ్చరించారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కోఠి , కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలను కార్మికులుగా గుర్తించకుండా కార్యకర్తలు అనే పేరుతో రోజంతా పనిచేయించుకోవడం దుర్మార్గమన్నారు. అతి తక్కువ జీతాలు చెల్లిస్తూ కార్మిక చట్టాలు అమలు చేయకుండా, కనీస వేతనాలు అమలు చేయకుండా శ్రమదోపిడికి గురి చేస్తున్నారని విమర్శించారు. కార్మిక నిబంధనల ప్రకారం వారికి రావలసిన పీఎఫ్ , ఈఎస్ఐ , పండగ , వారాంతపు సెలవులు అమలు చేయకపోవడం తీవ్ర అన్యాయమని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఆశా కార్మికులకు జనవరి నెల జీతాలు సగం మందికి మాత్రమే చెల్లించడం వలన కార్మికులు తీవ్ర గందరగోళానికి గురి అవుతున్నారని తెలియజేశారు. ఫీల్డ్ స్థాయిలో ఉండి పనిచేయుచున్నటువంటి ఆశా కార్మికులను ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు సబ్ సెంటర్లలో కూర్చోవాలి అని అక్రమ నిబంధనలను రూపొందించటం తీవ్ర అన్యాయమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చినటువంటి హామీ మేరకు రూ. 50 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, దురదృష్టవశాత్తు మరణిస్తే రూ.50 వేల మట్టి ఖర్చులు ప్రసూతి సెలవులు లాంటి డిమాండ్లను పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎన్ కరుణ కుమారి, ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఎన్ కవిత, ఏఐటియుసి రాష్ట్ర నాయకురాలు ఏ చంద్రకళ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు విజయనిర్మల, కల్పన, కళ, మనీ, దృపద, లక్ష్మి తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పనలో ముందున్న స్వ్యాసిస్, కింగ్స్ వెల్ హెచ్ ఆర్

**▶▶ 50 వేలకు పైగా యువతకు ఉపాధి కల్పన కల్పించం....అడ్వాన్స్ ఇండియా ఇనీషియేటివ్ వ్యవస్థాపకులు సురభి ▶▶ డిజిటల్ రంగంలో సరికొత్త విప్లవాత్మకమైన మార్పు సురభి**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ అడ్వాన్స్ ఇండియా ఇనీషియేటివ్ ప్రారంభం. కింగ్ వెల్, స్వ్యాసిస్ భాగస్వామ్యంతో ప్రముఖ హెచ్ ఆర్ నిపుణులు, వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులను ఒకే చోటు ఏర్పాటు. యువతకు మరింత ఉద్యోగ, ఉపాధి కల్పన లక్ష్యంగా ముందడుగు వేసిన అడ్వాన్స్ ఇండియా ఇనీషియేటివ్. హెచ్ఆర్ నిపుణులను తయారు చేయడం, దేశ ఆర్థికాభివృద్ధి బలోపేతం చేయడం, విదేశీ డిజిటల్ తగ్గించడం మరియు ఆవిష్కరణ, నైపుణ్యాలు, మానవ వనరుల అభివృద్ధి ఆధారంగా స్వావలంబన దేశాన్ని నిర్మించడంపై ఈ సంస్థ ముఖ్య ఉద్దేశమాని వ్యవస్థాపకురాలు సురభి అన్నారు.

స్థాపకురాలు సురభి నాయకత్వంలో ఈ ఇనిషియేటివ్ దేశాభివృద్ధి, సామాజిక బాధ్యత, ఆర్థిక సాధికారతపై ఆధారపడిన దృష్టిని ప్రతిబింబిస్తుంది. దేశభక్తి మరియు దూరదృష్టి కలిగిన నాయకురాలిగా గుర్తింపు పొందిన శ్రీమతి సురభి, ఉపాధి సృష్టి, నైపుణ్యాభివృద్ధి మరియు దేశనిర్మాణం పై కేంద్రీకృతమైన కార్యక్రమాల ద్వారా సమాజానికి నిరంతరం సేవలందిస్తున్నారు. ఆమె మార్గదర్శక తత్వం దేశాన్ని అన్నిటికంటే ముందుగా ఉంచుతుంది; స్థిరమైన పురోగతి ప్రజలను సాధికారులను చేయడం మరియు భారతదేశ స్వావలంబనను బలోపేతం చేయడం ద్వారా సాధ్యమవుతుందని ఆమె నమ్మకం. ఈ ఇనిషియేటివ్ ప్రధాన లక్ష్యం భారతదేశాన్ని ప్రపంచంలోని అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి దోహదపడడం. విద్య, పరిశ్రమ అవసరాలు మరియు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల మధ్య సమన్వయం సాధించడం ద్వారా, విద్యార్థులు మరియు యువ నిపుణులకు లక్షలాది ఉపాధి అవ కాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. భవిష్యత్‌కు అనుగు ణమైన నైపుణ్యాలు మరియు స్థిరమైన కెరీర్ మార్గాలను అందిం చడం ఈ ప్రయత్నంలో ముఖ్య భాగం. అడ్వాన్స్ ఇండియా ఇనిషియేటివ్ స్థాపకురాలు శ్రీమతి సురభి మాట్లాడుతూ భారతదేశం కేవలం చరిత్రగల దేశం మాత్రమే కాదు అది అపారమైన అవకాశాల దేశం. నేడు మన బాధ్యత స్వావలంబనతో, డిజిటల్ సార్వభౌమత్వంతో నిలిచే బ్రాంత్ దేశాన్ని నిర్మించడం. మన



యువత విదేశాలకు అవకాశాల కోసం వెళ్లకుండా, అవకాశాలను సృష్టించే శక్తిగా ఎదగాలి. అడ్వాన్స్ ఇండియా ఇనిషియేటివ్ ద్వారా మన ప్రజలను సాధికారులను చేస్తూ, సామర్థ్యాలను బలోపేతం చేస్తూ, భారత భవిష్యత్తును భారతీయులే తీర్చిదిద్దే దిశగా ముందుకు సాగుతున్నాం. దేశం కంటే ముందు ఏదీ లేదు. సమిష్టి కృషి, ఆవిష్కరణ మరియు ఐక్యతతో ప్రపంచ ఆర్థిక నాయకత్వాన్ని సాధిస్తూ, లక్షలాది మందికి గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు కల్పించే భారతదేశాన్ని నిర్మించగలము.

# 2పుస్తకాల ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :మహ్మద్ హసన్ రచించిన 1.మీ ఆలోచనలే మిమ్మల్ని నిర్దేశిస్తాయి 2.సామాజిక రాజకీయ పరిణామాలు దృష్టి కోణాలు - పుస్త కాల ఆవిష్కరణ ఏ వీ కాలేజీ లో తెలంగాణ సాహితీ దశాబ్ది సాహితీ ఉత్స వాల్లో ఆవిష్కరించారు. కవి ఏనుగు నరసింహా రెడ్డి పుస్తకాలను ఆవిష్క రించారు.కుకుడాల గోవర్ధన్ పల్లె సతీష్ కనిష్క మహేందర్ రెడ్డి నందిని సిద్ధారెడ్డి ప్రొ. రఘు దాసరి శ్రీరాములు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాదంపై యువతకు అవగాహన పెంపు

**కూకట్‌పల్లిలో డివైఎఫ్ఐ సామూహిక అధ్యయనం**



కూకట్‌పల్లి, మేజర్ న్యూస్ : యువతలో సామాజిక రాజకీయం అవగాహన పెంపొం దించాలనే లక్ష్యంతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే సందర్భంగా సామూహిక అధ్యయన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమం చర్చా వాతావరణాన్ని నెలకొల్పింది.జిల్లా నాయకులు చైతన్య రెడ్డి మాట్లాడుతూ, సామ్రాజ్యవాద విధానాలు ప్రపంచ దేశాల ఆర్థిక, రాజకీయ వ్యవస్థలపై చూపుతున్న ప్రభావాలను విశ్లేషించారు. అభివృద్ధి పేరుతో బలహీన దేశాల వనరుల వినియోగం, అంతర్జాతీయ పరిణామాల ప్రభావం వంటి అంశాలపై యువతలో అవగాహన అవసరమని పేర్కొన్నారు. పుస్తక పఠనం సాహిత్యాస్వాదనకే పరిమితం కాకుండా చరిత్రాత్మక, విమర్శనాత్మక దృష్టికోణాన్ని పెంపొందించే సాధనమని అన్నారు.

సామూహిక అధ్యయనాల ద్వారా చర్చా సంస్కృతి బలోపేతం అవుతుందని, సమకాలీన రాజకీయాలు, ఆర్థిక అసమానతలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై విస్తృత చర్చ జరిగింది. ప్రజాస్వామ్య పరిరక్షణ, సమానత్వం కోసం యువత బాధ్యతాయుత పాత్ర పోషించాలనే పిలుపునిచ్చారు.

అనంతరం రెడ్ బుక్ డే ప్రాముఖ్యతను వివరించి, ఇటువంటి అధ్యయన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీను, పవన్, ఆతిథ్య, అశోక్, హనుమంతు, జగన్, బ్రహ్మజీ తదితరులు పాల్గొన్నారు.

# భాషా ప్రొఫెసర్లకు అవార్డులు ప్రదానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రపంచంలో ఎన్నో భాషలు ఉన్న అందులో మాతృభాష గొప్పదని తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ మేధావుల పురం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో అంతర్జాతీయ భాష దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సదస్సులో ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. భాష అంటే కేవలం మాట్లాడుకునేదే కాదు అది ఒక జాతి చరిత్ర సంస్కృతి సాంప్రదాయాలు విలువలను ప్రతిబింబించే అద్దం లాంటిదని వివరించారు.తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ ఈ సందర్భంగా రాష్ట్రంలోని నాలుగు యూనివర్సిటీల నుండి నలుగురు తెలుగు, హిందీ, ఉర్దూ, మరియు ఇంగ్లీష్ భాషల అధిపతులను లాంగ్వేజ్ ప్రొఫజెన్సీ ఎక్సలెన్స్ అవార్డు 26 20 26 ఎంపిక చేసామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ పర్యావరణవేత్త విద్యావేత్త లైన్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మాతృభాష తల్లితో సమానమని , తల్లిపాలు ఎంత ముఖ్యమో విద్యార్థులకు అంతే అవసరమని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ అడ్మిషన్స్ జాయిన్ డైరెక్టర్ ప్రొఫెసర్ మహమ్మద్ అక్తర్ అలీ, ఉస్మానియా యూనివర్సిటీ రిసెర్స్ స్కాలర్ డాక్టర్ రవితేజ చౌహన్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు హిందీ భాషలో సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ గచ్చిబౌలి తెలుగు భాషాధిపతి ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, హిందీలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ చంద్ర ముఖర్జీ ,ఇంగ్లీష్ మరి అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీలో ఆంగ్లం భాషలో డీన్ స్కూల్ ఆఫ్ ఇంగ్లీష్ లిటిరరీ స్టడీస్ ప్రొఫెసర్ సోంబ సాల్వి మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఉర్దూ విభాగం అధిపతి హెచ్ఓడి ప్రొఫెసర్ ముసరత్ జహాన్ లకు లాంగ్వేజ్ ప్రొఫిసియన్సీ ఎక్సలెన్స్ అవార్డు 2026 ను ముఖ్యఅతిథి ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి శాలువా, జ్ఞాపిక, పూలమాల మరియు ప్రశంస పత్రంతో ఘనంగా సన్మానించి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అయోధ్య రాములు, డాక్టర్ అమతుల్ వాహెబ్, డాక్టర్ ఆసియా జబీన్, సంస్థ కోఆర్డినేటర్లు జి వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య తదితరులు పాల్గొని ప్రసంగించారు

# పిట్ట గూడు- కవిత్వం ఆవిష్కరణ!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : గీతకార్మికుల సామాజిక జీవిత చిత్రణ చేస్తున్న కవి దా.తండ హరీష్ గౌడ్ పిట్ట గూడు- కవితా సంకలనం జరిగింది.5 పుస్తకాలు తీసుకువచ్చిన యువకవిని డా. ఏనుగు నరసింహా రెడ్డి అభినందించారు.లోకాన్ని పట్టించుకునేవాడే కవి అన్నాడు.ఆశా కవిత్వం బావుంది అన్నారు.ప్రకృతి లోని అన్ని జీవుల కంటే మనిషే ప్రమాదకారి అన్నాడు.గ్రామాలు నగరాలుగా మారుతున్న సందర్భంలో జీవన విధ్వంసాన్ని కవిత్వం చేసిన తీరును ప్రశంసించారు. డా. నందిని సిద్ధారెడ్డి యాకూబ్ సలీమా ఆనందా చారి ప్రొఫెసర్. రఘు అతిధులుగా హాజరయ్యారు జీవన తాత్వికత అభివ్యక్తి బావుందని అన్నారు.తెలంగాణ సాహితి దశాబ్ది సాహిత్యోత్సవాల్లో ఏవీ కాలేజీలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది.

# బస్తీ బాటలో జలమండలి ఈడీల క్షేత్రస్థాయి తనిఖీలు



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నగరంలోని వివిధ ప్రాంతాల్లో నీటి సరఫరా మరియు మురుగునీటి వ్యవస్థ మెరుగుపరచడమే లక్ష్యంగా జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. మల్కాజిగిరి, హైదరాబాద్, సైబరాబాద్ రీజియన్ల పరిధిలో జరుగుతున్న పనులను పరిశీలించి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మల్కాజిగిరి రీజియన్: వాణిజ్య కనెక్షన్లపై కొరడా మల్కాజిగిరి రీజియన్ ఈడీ పంకజ నాగోలు సర్కిల్ పరిధిలో పర్యటించారు. ?నాణ్యత పరిశీలన: కలుషిత నీటి సరఫరా ఫిర్యాదుల నేపథ్యంలో నీటి నాణ్యతను, ప్రెజర్‌ను స్వయంగా తనిఖీ చేశారు. ఒక ఇంట్లో సంప్ సరిగ్గా లేకపోవడం వల్ల నీరు మురికిగా మారుతున్నట్లు గుర్తించి, వినియోగదారులకు అవగాహన కల్పించారు. ?జరిమానా: తనిఖీల్లో భాగంగా ఒక వాణిజ్య సంస్థ గృహ వినియోగ టారిఫ్ వాడుతున్నట్లు గుర్తించారు. వెంటనే ఆ కనెక్షన్‌ను కమర్షియల్ కేటగిరీకి మార్చాలని, జరిమానా విధించాలని అధికారులను ఆదేశించారు. ?నిర్మాణ పనులు: బండ్లగూడ, మన్సూరాబాద్ వార్డుల్లో జరుగుతున్న సీవరేజ్ పైప్‌లైన్ పనులను పరిశీలించి వేగవంతం చేయాలని సూచించారు. **హైదరాబాద్ రీజియన్: నీటి సరఫరా షెడ్యూల్‌పై సమీక్ష.** హైదరాబాద్ రీజియన్ ఈడీ సామ్రాట్ అశోక్ డివిజన్ 16 మరియు 8 పరిధిలో పర్యటించారు. ఓవర్‌ఫ్లో సమస్యలు: మస్జిద్-ఎ-అలి రషీద్ జెహ్మీ ప్రాంతంలో సీవరేజ్ ఓవర్‌ఫ్లో సమస్యను గుర్తించి తక్షణ పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. పంపిణీ వ్యవస్థ: బాలాపూర్ రిజర్వాయర్ ద్వారా జరుగుతున్న నీటి సరఫరా, ప్రెజర్ మేనేజ్‌మెంట్ మరియు ఫిర్యాదుల పరిష్కార విధానంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మసీదులకు ట్యాంకర్ల ద్వారా అందుతున్న నీటి సరఫరా స్థితిగతులను కూడా అడిగి తెలుసుకున్నారు. సైబరాబాద్ రీజియన్: ఎస్టీపీ పనుల పరిశీలన సైబరాబాద్ రీజియన్ ఈడీ సంతోష్ తన పరిధిలోని కీలక ప్రాజెక్టులను సందర్శించారు. ఫిల్లింగ్ స్టేషన్లు: మణికొండ ప్రెషర్ ఫిల్టర్లు, కేపీహెచ్‌బీ ఫేజ్-4 ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ల నిర్వహణను తనిఖీ చేశారు. ట్రంక్ లైన్ పనులు: హఫీజ్‌పేట్ ముల్లకట్టువ వద్ద ఎస్టీపీ కి సంబంధించిన సీవరేజ్ ట్రంక్ లైన్ పనుల పురోగతిని సమీక్షించారు. సెక్రటేరియట్ ఎంప్లాయీస్ కాలనీలో నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో అలసత్వం వహించకూడదని, క్షేత్రస్థాయి సమస్యలను యుద్ధప్రతిపాదికన పరిష్కరించాలని ఈ సందర్భంగా ఈడీలు అధికారులను ఆదేశించారు.

## అర్హులైన మత్స్యకారులకు రాయితీతో ద్విచక్రవాహనాలు మంజూరుకు దరఖాస్తులకు ఆహ్వానం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంకింద తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ హైదరాబాద్ జిల్లాల అర్హత కలిగిన మత్స్యకారులకు ద్విచక్రవాహనాలను 2026-26 సంవత్సరంనకుగాను చేపల అమ్మకం చేసుకోడానికి 40 శాతం రాయితీతో,జ నరల్, 60శాతం రాయితీతో,మహిళలు, ఏస్సీ,ఎస్టీ కేటగిరి మొత్తం 16యూనిట్స్‌ను మంజూరు చేసిందని జిల్లా మత్స్య శాఖ అధికారి వి. రజినీ ఓ ప్రకటనలో తెలిపారు. ద్విచక్రవాహనాలు,ఐస్ బాక్స్‌తో కూడిన యూనిట్లు మొత్తం 16 యూనిట్లు మంజూరు చేసిందని, ఒక్కో యూనిట్ విలువ రూ.75,000 వరకు కలదన్నారు. జనరల్‌వారికి రూ.30,000ల రాయితీ,మహిళలకు రూ.45,000 లు,ఎస్సీ,ఎస్టీలకు రూ. 30,000ల వరకు తగిన రాయితీ ఉంటుందన్నారు. ఈ పథకంలో దరఖాస్తు చేసుకునే ఆసక్తిగల మత్స్యకారులు,వృత్తిలో ఉన్నవారు /మహి ళలనుంచికూడా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వి.రజినీ తెలిపారు. చేపలు అమ్మకంలో అనుభవం కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,గతంలో ఏదైనా పథకంలో లబ్ది పొందినవారు అనర్హులన్నారు. పైన తెలిపిన యూనిట్లకు అర్హులైన వారు మాత్రమే దరఖాస్తు లను మాసబ్‌ట్యాంక్‌లోని శాంతినగర్‌లోగల మత్స్య శాఖ అధికారి కార్యాలయం,గ్రౌండ్ ఫ్లోర్‌లో ఈనెల 26వ తేదిలోగా తమ దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు.

# వారాసిగూడలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు

## పాల్గొన్న సికింద్రాబాద్ జోన్ డిసిపి రక్షిత కృష్ణమూర్తి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సామాన్య ప్రజలను సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేసే లక్ష్యంతో, సికింద్రాబాద్ జోన్ పోలీస్ విభాగం ఈ రోజు వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని జామియా ఉస్మానియా వద్ద గల ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో భారీ సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సికింద్రాబాద్ జోన్ డిసిపి రక్షిత కె. మూర్తి, ఐపిఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిలకలగూడ ఏసీపీ కె. శశాంక్ రెడ్డి, వారాసిగూడ ఇన్‌స్పెక్టర్ రవీందర్ గౌడ్, సెక్టర్ ఎస్సై రామచంద్రారెడ్డి, సికింద్రాబాద్ జోన్ మహిళా ఎస్సై మేఘన మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిసిపి రక్షిత కృష్ణమూర్తి, ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రస్తుతం మొబైల్ గేమింగ్ మరియు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న సైబర్ మోసాల గురించి ఆసక్తికరమైన ఉదాహరణలతో వివరించారు. మొబైల్ గేమ్స్ ద్వారా మోసాలు: మనం మొబైల్ ఫోన్స్‌లో క్యాండీ క్రష్ వంటి ఆటలు ఆడుతున్నప్పుడు, ఒక లెవల్ నుండి మరో లెవల్‌కి వెళ్ళినప్పుడు ఫ్రీ గిఫ్ట్ ఆఫర్లు వస్తుంటాయి. గిఫ్ట్స్ అంటే ఇష్టంతో మనం ఆలోచించకుండా వాటిని క్లిక్ చేస్తాము. అవి మనల్ని ప్రమాదకరమైన పేజీలకు తీసుకెళ్లి, అనధికారిక యాప్‌లను డౌన్‌లోడ్ చేసేలా ప్రోత్సహిస్తాయి అని ఆమె హెచ్చరించారు. ఓటిపి భద్రత: ఎట్టి పరిస్థితుల్లోనూ మీ వ్యక్తిగత ఓటిపిని ఎవరికీ షేర్‌చేయకూడదు. బ్యాంక్ మోసాలు: క్రెడిట్ కార్డ్ పరిమితి పెంచుతామని వచ్చే ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ధృవీకరణ: ఏవైనా ఆర్థిక పరమైన సందేహాలు ఉంటే నేరుగా మీ బ్యాంక్ శాఖకు వెళ్లి మేనేజర్ ని సంప్రదించడం సురక్షితం. అనధికారిక యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం వల్ల మీ వ్యక్తిగత సమాచారం దొంగిలించబడే ప్రమాదం ఉందని, సైబర్ భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు.

# పలు ప్రాంతాల్లో పర్యటించిన జెఎండీ మయాంక్ మిట్టల్

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జలమండలి జెఎండీ మయాంక్ మిట్టల్ జలమండలి.. బస్తీ బాట.. భాగంగా ఓఅండ్ డివిజన్ నం. 29, పీర్జాదిగూడ సెక్షన్‌లో పరిధిలోని పర్యటించి పీర్జాజాదిగూడలో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ సోలార్ ఎలక్ట్రో క్లోరినేటర్‌ను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశంలో మెట్రో కస్టమర్ కేర్‌కు వచ్చిన వివిధ ఫిర్యాదులు, కలుషిత నీటి సరఫరా, ట్యాంకర్ల డిమాండ్, నీటి లీకేజీలు మొదలైన అంశాలపై సమగ్రంగా సమీక్షించి, వాటిని గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.




## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సాయి వైభవ్ కాలనీ లో ఎమ్మెల్యే ఎస్ డీ ఎఫ్ నిధులు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న నూతన కమ్యూనిటీ హాల్ కు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా కాలనీ ప్రజలకు సమావేశాలు మరియు సామాజిక కార్యక్రమాలు నిర్వహించేందుకు మంచి సౌకర్యం కలుగుతుందని తెలిపారు. కమ్యూనిటీ హాల్ ను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కాలనీ అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.

# వివేకానంద నగర్‌లో వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ ప్రారంభం



వివేకానంద నగర్, మేజర్ న్యూస్: వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసుదేవ్ కో-ఆపరేటివ్ సొసైటీ బ్యాంక్‌ను పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ, సహకార బ్యాంకింగ్ వ్యవస్థ స్థానిక ప్రజలకు ఆర్థిక సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాలు, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇలాంటి బ్యాంకులు మరింత చేరువ అవుతాయని తెలిపారు. పారదర్శక సేవలు, వినియోగదారుల నమ్మకం బ్యాంకు అభివృద్ధికి పునాది కావాలని సూచించారు. బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేసిన నిర్వాహకులను అభినందించిన గాంధీ, ప్రజలు సహకార బ్యాంకింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో అత్యాధునిక గ్లాకోమా ఇనిస్టిట్యూట్ ప్రారంభం







హైదరాబాద్, మేజర్ న్యూస్ : గ్లాకోమా చికిత్స, పరిశోధనల కోసం ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలలో అత్యాధునిక కళత్తూరు వేణుగోపాల్ రెడ్డి గ్లాకోమా ఇన్‌స్టిట్యూట్‌ను దివంగత కళత్తూరు వేణుగోపాల్ రెడ్డి భార్య మల్లికా రెడ్డి తమ కుటుంబ సభ్యుల సమక్షంలో హైదరాబాద్‌లోని బంజారా హిల్స్, కల్లం అంజి రెడ్డి క్యాంపస్ లో ప్రారంభించారు. అకాడెమియా ఆప్తాల్మోలాజికా ఇంటర్నేషనలిస్ చైర్‌కు తాజాగా ఎన్నికైన డాక్టర్ శిరీషా సెంథిల్ ఈ సంస్థకు నేతృత్వం వహించనున్నారు. కళత్తూరు వేణుగోపాల్ రెడ్డి స్వయంకృషితో ఎదిగిన పారిశ్రామికవేత్త. పట్టుదల, సమగ్రత, సేవాతత్పరత కలిగిన వ్యక్తి. ఆయన స్వయంగా గ్లాకోమా వ్యాధితో పోరాడి, చివరికి ఆ వ్యాధి కారణంగా చూపు కోల్పోయారు. గ్లాకోమాపై అవగాహన కల్పించడంలోనూ చికిత్సలోనూ గత దశాబ్ద కాలంగా కళత్తూరు కుటుంబం (కుమారి కవిత కళత్తూరు, రవి కొల్లి నేతృత్వంలో) ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు అండగా నిలుస్తోంది. అందరికీ నాణ్యమైన చికిత్స, గౌరవప్రదమైన సేవలు అందాలన్న ఆయన ఆశయానికి ప్రతిరూపంగా నిలుస్తుంది. ఈ ఇన్‌స్టిట్యూట్ ద్వారా, భారతదేశంతో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో కూడా గ్లాకోమా చికిత్స సామర్థ్యాన్ని పెంపొందించడానికి, పరిశోధనలను ప్రోత్సహించడానికి కళత్తూరు కుటుంబం తమ నిబద్ధతను చాటుకుంది.

ప్రపంచవ్యాప్తంగా కేవలం 100 మంది అత్యుత్తమ కంటి వైద్య నిపుణులకు మాత్రమే చోటుండే ప్రతిష్టాత్మక అకాడెమియా ఆప్తాల్మోలాజికా ఇంటర్నేషనలిస్ చైర్‌కు డాక్టర్ శిరీషా సెంథిల్ ఎన్నికయ్యారు. ఈ అకాడెమియా ఆప్తాల్మోలాజికా ఇంటర్నేషనలిస్ (ఏఓఐ) అనేది నేత్ర వైద్య రంగంలో ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత స్థాయి కలిగిన అంతర్జాతీయ సంస్థ. ప్రపంచంలోని అత్యంత ప్రతిభావంతులైన 100 మంది విద్యావేత్తలకు మాత్రమే ఇందులో సభ్యత్వం ఉంటుంది. నేత్ర వైద్య శాస్త్రంలో, చికిత్సా రంగంలో అంతర్జాతీయ స్థాయిలో విశేషమైన నాయకత్వాన్ని, నిరంతర ప్రతిభను కనబరిచిన వారికి మాత్రమే సభ్యత్వం లభిస్తుంది. డాక్టర్ శిరీషా సెంథిల్ ముఖ్యంగా పిల్లలలో వచ్చే గ్లాకోమా, సెకండరీ యాంగిల్-క్లోజర్ గ్లాకోమా, క్లిష్టమైన శస్త్రచికిత్సల నిర్వహణలో ఆధునిక అవగాహనను పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ఒక క్లినిషియన్-సైంటిస్ట్‌గా ఆమె చేస్తున్న పరిశోధనలు, సాక్ష్యాధారిత చికిత్సా విధానం, రోగుల పట్ల ఆమెకు ఉన్న కారుణ్యం, తదుపరి తరం కంటి వైద్యులకు ఆమె అందిస్తున్న మార్గదర్శకత్వం అంతర్జాతీయంగా గుర్తింపు పొందాయి. ఈ ఘనతతో ఏఓఐలో ముగ్గురు ఫ్యాకల్టీ సభ్యులకు ప్రాతినిధ్యం లభించిన భారతదేశంలోని ఏకైక సంస్థగా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల నిలిచింది. ఇప్పటికే ఇందులో సభ్యులుగా ఉన్న డాక్టర్ గుళ్ళపల్లి ఎన్ రావు (గతంలో ఏఓఐ అధ్యక్షుడిగా పని చేశారు), డాక్టర్ ప్రశాంత్ గార్గ్ సరసన ఇప్పుడు డాక్టర్ శిరీషా సెంథిల్ చేరారు. ఈ గ్లోబల్ అకాడమీలో వీరి ఉనికి ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల క్లినికల్ కేర్, దూరదృష్టితో కూడిన నాయకత్వం, ప్రపంచవ్యాప్త ప్రభావం చూపే పరిశోధనల పట్ల ఉన్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. డాక్టర్ శిరీషా సెంథిల్ నియామకం అంతర్జాతీయ స్థాయిలో ఈ ఇనిస్టిట్యూట్ కీర్తిని మరింత పెంచడమే కాకుండా, నేత్ర సంరక్షణ, పరిశోధన రంగాలలో ఈ సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

# జాతీయ పారా ట్రాక్ సైక్లింగ్‌లో ప్రభంజనం

**- 18 స్వర్ణాలతో సత్తా చాటిన ఆదిత్య మెహతా ఫౌండేషన్ అథ్లెట్లు**




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్ వెలోడ్రోమ్ వేదికగా జరిగిన జాతీయ పారా ట్రాక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఏఎంఎఫ్) అథ్లెట్లు ప్రభంజనం సృష్టించారు. వివిధ విభాగాలలో పోటీ పడి 18 స్వర్ణాలు, 3 రజత పతకాలతో అగ్రస్థానంలో నిలిచారు. యువ అథ్లెట్లు అందరూ క్లీన్ స్వీప్ చేశారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా జరిగిన ఇండివిడ్యువల్ పర్స్యూట్, టైమ్ ట్రయల్, స్ప్రింట్ వంటి విభాగాల్లో క్రీడాకారులు తమ అసాధారణ ప్రతిభను చాటారు. దేశవ్యాప్తంగా వచ్చిన అత్యుత్తమ పారా సైక్లిస్టులతో పోటీపడి అథ్లెట్లు పట్టుదల, క్రీడా నైపుణ్యాన్ని నిరూపించుకున్నారు.

ఈ ఛాంపియన్‌షిప్‌లో వివిధ విభాగాల్లో పతకాలు సాధించిన వారి వివరాలు.. మహరాష్ట్రకు చెందిన అన్షుమన్ (15 ఏళ్లు) ఎంసీ1, 3 స్వర్ణ పతకాలు, అంధ్రప్రదేశ్ కు చెందిన అర్షద్ ఎంసీ2, 3 స్వర్ణ పతకాలు, తెలంగాణకు చెందిన ఆర్యవర్ధన్ ఎంసీ2, 3 రజత పతకాలు, ఆంధ్రప్రదేశ్ కు చెందిన పవన్ ఎంసీ3, 3 స్వర్ణ పతకాలు, గుజరాత్‌కు చెందిన విశ్వ (16 ఏళ్లు) డబ్ల్యుసీ3, 3 స్వర్ణ పతకాలు, ఉత్తరప్రదేశ్ కు చెందిన సమీర్ (16 ఏళ్లు) ఎంసీ4, 3 స్వర్ణ పతకాలు, జమ్మూ ? కాశ్మీర్‌కు చెందిన ఆబిద్ (17 ఏళ్లు) ఎంసీ5, 3 స్వర్ణ పతకాలు గెలుచుకున్నారు.

ఈ అథ్లెట్లు ప్రదర్శించిన అద్భుతమైన పట్టుదల, క్రమశిక్షణ, ప్రపంచ స్థాయి భారతీయ పారా-సైక్లింగ్ ప్రతిభను వెలికితీయడంలో ఆదిత్య మెహతా ఫౌండేషన్ నిబద్ధతను మరోసారి చాటి చెప్పాయి. అంతర్జాతీయ వేదికలపై భారత్ గర్వించేలా చేయడమే లక్ష్యంగా ఈ సంస్థ కృషి చేస్తోంది. జాతీయ, అంతర్జాతీయ వేదికలపై విజయం సాధించేలా నిరంతరం సహకరిస్తున్న అల్కాన్, జీఎంఎంసీఓ, ఇన్వెస్కో, ఫ్లట్టర్ ఎంటర్టైన్మెంట్ ఇండియా సంస్థలకు ఆదిత్య మెహతా ఫౌండేషన్ కృతజ్ఞతలు తెలిపింది.

## అపోలో డయాగ్నోస్టిక్స్ టాక్స్ సేవర్ ప్రారంభం

**- పన్ను ఆదాతో పాటు మెరుగైన ఆరోగ్యం**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : దేశవ్యాప్తంగా ఆదాయపు పన్ను ఫైలింగ్ సందడి సమీపిస్తున్న తరుణంలో అపోలో డయాగ్నోస్టిక్స్ అద్భుతమైన అవకాశాన్ని ముందుకు తెచ్చింది. ఆర్థిక ప్రణాళికను ఆరోగ్య రక్షణతో ముడిపెడుతూ ప్రత్యేకంగా టాక్స్ సేవర్ హెల్త్ ప్యాకేజీని ప్రారంభించింది. ఈ సందర్భంగా అపోలో డయాగ్నోస్టిక్స్ నేషనల్ టెక్నికల్ హెడ్, చీఫ్ పాథాలజిస్ట్ డాక్టర్ రాజేష్ బెంద్రే మాట్లాడుతూ రూ. 4,250 విలువైన 75 రకాల పరీక్షలను కేవలం రూ. 2,500 అందించడమే కాకుండా, ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80డీ కింద రూ. 5,000 వరకు పన్ను మినహాయింపు పొందే వెసులుబాటును ఈ ప్యాకేజీ కల్పిస్తోందన్నారు. ఆర్థిక ప్రణాళిక, శారీరక ఆరోగ్యం మధ్య సమతుల్యతను పెంపొందించే లక్ష్యంతో ఉద్యోగ నిపుణులు తమ పన్ను బాధ్యతలను తగ్గించుకుంటూనే ముందస్తు ఆరోగ్య పరీక్షలకు ప్రాధాన్యత ఇచ్చేలా రూపొందించామని పేర్కొన్నారు. మధుమేహం, కిడ్నీ ప్రొఫైల్, లివర్ ప్రొఫైల్, బోన్ డెన్సిటి, హార్మోన్ ప్రొఫైల్ వంటి కీలకమైన పరీక్షలు కలవన్నారు.

భారతదేశంలో అకాల మరణాలకు సుమారు 65 శాతం అంటువ్యాధులు కాని వ్యాధుల పెరుగుదల వల్లేనన్నారు. ఇది ముందస్తు జాగ్రత్తల అవసరాన్ని చాటి చెబుతుందన్నారు. గుండె జబ్బులు, దీర్ఘకాలిక మూత్రపిండాల సమస్యల వంటి జీవనశైలి వ్యాధుల నిశ్శబ్ద పురోగతిని అడ్డుకోవడానికి ముందస్తు పరీక్షలే మార్గమన్నారు. వ్యాధులను ముందుగా గుర్తించడం వల్ల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, వ్యాధి ముదిరిన తర్వాత అయ్యే భారీ వైద్య ఖర్చుల నుంచి ఆర్థిక రక్షణ కూడా లభిస్తుందని పేర్కొన్నారు. ఈ టాక్స్ సేవర్ ప్యాకేజీని డిజిటల్‌గా లేదా దేశవ్యాప్తంగా ఉన్న అపోలోకు చెందిన ఐదు వేలకు పైగా కేంద్రాలలో బుక్ చేసుకోవచ్చన్నారు. దీనితో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఇంటి నుంచే రక్త నమూనాలను సేకరించే వెసులుబాటు ఉందన్నారు. ఆరోగ్య స్థితిని సులభంగా ట్రాక్ చేయడానికి ట్రెండ్ అనాలిసిస్‌తో కూడిన స్మార్ట్ రిపోర్ట్స్ కలవన్నారు. చెన్నైలోని అపోలో డిజి-స్మార్ట్ సెంట్రల్ రిఫరెన్స్ లాబొరేటరీ ద్వారా రోగులకు వేగవంతమైన రోగనిర్ధారణ ఫలితాలు అందుతాయని తెలిపారు.

# హైదర్‌నగర్‌లో విద్యార్థులకు పరీక్షల కిట్లు పంపిణీ




హైదర్‌నగర్ మేజర్ న్యూస్, : హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అలీ తలాబ్ చెరువు సమీపంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజీలో పదవ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షల సన్నద్ధత కోసం పరీక్షల కిట్లు పంపిణీ చేశారు. క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు జామెట్రీ బాక్స్, ప్యాడ్, కలములతో కూడిన కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు అభినందనీయమన్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో వీరోచిత పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని సూచించారు. పరీక్షల కిట్లు అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సమర్థంగా సిద్ధమై రాబోయే పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నిమ్మల జితేంద్ర, పాఠశాల సిబ్బంది, క్షత్రియ సేవ సమితి అధ్యక్షుడు సుధీర్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ సురేష్ వర్మ, జాయింట్ సెక్రటరీ చైతన్య వర్మ, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు రవితేజ వర్మ, యశ్వంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# పద్మావతి ప్లాజాలో అగ్ని ప్రమాదం అప్రమత్తమైన అధికారులు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ సర్కిల్ పరిధిలోని భాగ్యనగర్‌లోని పద్మావతి ప్లాజాలో ఉన్న ఒక మొబైల్ షాపులో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం లేదా గాయాలు సంభవించలేదు.

సమాచారం అందుకున్న వెంటనే ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి తమ బృందంతో కలిసి సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. సంబంధిత విభాగాలకు అవసరమైన సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.

## వినియోగదారులను ఆకట్టుకుంటున్న బ్రిగేడ్ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ 'బ్రిగేడ్ షోకేస్'




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ హైదరాబాద్‌లో తొలిసారిగా నిర్వహిస్తున్న ఫ్లాగ్‌షిప్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ 'బ్రిగేడ్ షోకేస్' వినియోగదారులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నాణ్యమైన నిర్మాణాలు, ప్రీమియం నివాస ప్రాజెక్టులతో పేరుగాంచిన బ్రిగేడ్ గ్రూప్ ఈ ప్రత్యేక ప్రదర్శన ద్వారా గృహ కొనుగోలుదారులు, పెట్టుబడిదారుల నుంచి మంచి స్పందనను పొందుతోంది. ఈ ఎగ్జిబిషన్ ఫిబ్రవరి 22వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 8 గంటల వరకు హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హైదరాబాద్ లో జరుగుతోంది. ఇందులో హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, మైసూరు వంటి ప్రధాన నగరాల్లోని 12కంటే ఎక్కువ ప్రత్యేక ప్రాజెక్టులతో పాటు నాలుగు కొత్త లాంచ్‌లను ప్రదర్శిస్తున్నారు. తాజా ఆర్కిటెక్చరల్ డిజైన్‌లు, ఇప్పటికే పూర్తయిన నిర్మాణాలను ఒకేచోట ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని ఈ షోకేస్ కల్పిస్తోంది. ఈ సందర్భంగా బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్ మైసూర్ మాట్లాడుతూ, హైదరాబాద్ తమ అభివృద్ధి వ్యూహంలో కీలక మార్కెట్‌గా ఉందన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణ విస్తరణ, పెట్టుబడులకు అనుకూల వాతావరణం నగరాన్ని దేశంలోని ఆశాజనక రియల్ ఎస్టేట్ గమ్యస్థానాల్లో ఒకటిగా నిలిపాయని తెలిపారు. హైదరాబాద్ ప్రజల మారుతున్న జీవనశైలి అవసరాలకు అనుగుణంగా, నాణ్యమైన మరియు ఆలోచనాత్మకంగా రూపొందించిన ప్రాజెక్టులను పరిచయం చేయడమే ఈ షోకేస్ లక్ష్యమని పేర్కొన్నారు. బ్రిగేడ్ షోకేస్ సందర్భంగా గృహ కొనుగోలుదారుల కోసం పరిమిత కాల ప్రత్యేక ఆఫర్లను కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బుకింగ్ చేసిన ప్రతి ఇంటికి గరిష్టంగా రూ. 5 లక్షల విలువైన బంగారం వంటి ఆకర్షణీయమైన ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రత్యేక ఆఫర్లు, విస్తృత ప్రాజెక్టుల ప్రదర్శనతో బ్రిగేడ్ షోకేస్ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది.

# మాతృభాషే మన స్వాభిమానం

● బాలికల హాస్టల్‌లో ఘన చైతన్య జ్వాల డా. హిప్నో పద్మా కమలాకర్ ● డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ డైరెక్టర్






హైదరాబాద్, మేజర్‌న్యూస్ : మాతృభాషే మన స్వాభిమానమని డా.హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్ డైరెక్టర్ డా. హిప్నో పద్మా కమలాకర్ అన్నారు. కొవ్వూరు సమీపంలోని IWHC జి.సి. బాలికల హాస్టల్‌లో 8, 9, 10 తరగతి విద్యార్థినుల కోసం శనివారం నిర్వహించిన "మాతృభాషా బోధన" సెమినార్ ఉత్సాహభరిత ంగా, ఆలోచనాత్మకంగా జరిగింది. విద్యార్థినుల్లో తెలుగు పట్ల గర్వభావం, అవగాహన పెంచే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా మాతృభాషల పరిరక్షణ అవసరాన్ని గుర్తు చేస్తూ, ఖచీజుూజా 1999లో ఫిబ్రవరి 21ను అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించిన విషయం ప్రస్తావించారు.ప్రధాన అతిథి డా. హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ భాష అనేది కేవలం మాటల సమాహారం కాదు... అది మన సంస్కృతి, మన భావాలు, మన గుర్తింపు అన్నారు. ఒక భాష అంతరించిపోవడం అంటే ఆ భాషకు చెందిన జానపద గాథలు, సామెతలు, సాహిత్యం, జ్ఞాన సంపద, సంప్రదాయాలన్నీ కనుమరుగ వడమే" అని పేర్కొన్నారు. మాతృభాషలో నేర్చుకున్న విద్య జీవితాంతం నిలిచే బలమైన పునాది అవుతుందని తెలిపారు. మన తెలుగు భాషను సులభంగా, అందరికీ అర్థమయ్యేలా చేయాలని కృషి చేసిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి గారి జయంతి రోజున మనం తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ప్రత్యేక అతిథి డా. ఎమ్. హరి విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రపంచ భాషలను నేర్చుకోవడం అవసరం... కానీ మాతృభాషను విస్మరించడం ప్రమాదకరం. వాడనిది ఏదైనా ఉనికి కోల్పోతుందన్నారు. అందుకే ఇంట్లో తల్లిదండ్రులు పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడాలి" అని పిలుపుని చ్చారు. గౌరవ అతిథి డా. మైదవోలు పద్మజా రాణి తెలుగు సాహిత్య వైభవాన్ని వివరిస్తూ, మంచి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డా. పి. రమేష్ కుమార్ పాల్గొని, మాతృభాషలో భావాలను వ్యక్తీకరించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం, భావోద్వేగ సమతుల్యత పెరుగుతాయని వివరించారు. మాతృభాష పిల్లల మానసిక వికాసానికి కీలకమని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థినుల కోసం వ్యాస రచన పోటీలు నిర్వహించారు. "మాతృభాషా ప్రాముఖ్యత", "తెలుగు నా గర్వం" వంటి అంశాలపై విద్యార్థినులు ఉత్సాహంగా వ్యాసాలు రచించారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమానికి హాస్టల్ వార్డెన్ శ్రీమతి ఎ. సూర్య కుమారి గారు అధ్యక్షత వహించారు. నిర్వాహకులు శ్రీ ముత్తాల సుబ్బారావు గారు, శ్రీమతి ఎ. సూర్య కుమారి గారు సమర్థవంతంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినులు ప్రశ్నలు అడిగి చర్చల్లో చురుకుగా పాల్గొన్నారు. అతిథులను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ సదస్సు విద్యార్థినుల్లో మాతృభాషపై చైతన్యాన్ని రగిలించి, తెలుగు గర్వాన్ని మరింత బలపరిచిన ప్రేరణాత్మక కార్యక్రమంగా నిలిచింది. "మాతృభాషను కాపాడటం అంటే మన స్వాభిమానాన్ని కాపాడటమే" అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య





షాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21) షాబాద్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల మన్మర్రి లో విద్యార్థుల తల్లిదండ్రులు,మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి, విద్యార్థుల ప్రగతి పనితీరును తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.ఈ సమావేశంలో విద్యార్థులు తెలుగు,ఇంగ్లీష్, గణిత అంశాలకు సంబంధించి భాష, న్యూమరాసి,పద్య, గద్య రూపంలో కొన్ని ప్రతిభ పఠన నైపుణ్యాలను తల్లిదండ్రుల సమక్షంలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మాట్లాడుతూ... ప్రభుత్వ బడులలో చదువుకునే విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు దీటుగా పోటీపడి చదువుతున్నారని, ఉపాధ్యాయులు తరగతిలో బోధించే అంశాలను ఇంటిదగ్గర విద్యార్థులు చదువుతున్నారా లేదా అనే విషయాన్ని తల్లిదండ్రులు పర్యవేక్షించాలని, తల్లిదండ్రులు వారి పిల్లల కోసం ఇంటిదగ్గర కొంత సమయం కేటాయించి వారి యొక్క చదువులను క్షుణ్ణంగా పరిశీలించాలని, విద్యార్థుల చదువుల పట్ల ఎలాంటి సందేహాలున్న పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులను కలవాలని, విద్యార్థుల చదువులకు సంబంధించిన అంశాల పట్ల చర్చించాలని,ప్రతి ఇంట్లో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్టడీ కార్నర్ ఏర్పాటు చేయాలని తెలపడం జరిగింది. పరీక్షలు సమీపిస్తునందున విద్యార్థులు ఇంటిదగ్గర ఆటలు తగ్గించి పాఠశాలలో నేర్చుకున్న అంశాలను ఇంటిదగ్గర తిరిగి చదవాలని తెలపడం జరిగింది.ఈ సమావేశంలో గ్రామ ప్రథమ పౌరులు లాలాపేట బందెయ్య,వార్డ్ సభ్యులు, రాములు,వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు,అనురాధ, మమత, రాధిక,కొమరమ్మ, మానెమ్మ,హారిక,ఈదయ,సతీష్,శంకరయ్య, నరసింహులు, బీరయ్య లక్ష్మి,మాధవి, పాఠశాల ఉపాధ్యాయులు, వెంకటమ్మ,శ్రీలత చంద్రకళ,పాఠశాల సిబ్బంది శ్యామలమ్మ,మల్లమ్మ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రాహుల్ జీ... రాజ్యసభ సీటు బీసీలకే ఇవ్వండి

● సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీనీ కాపాడుతుంది ● పెద్దల సీటు, స్కాములు చేసే గద్దలకి ఇవ్వకండి ● రాజ్యసభ సీటు అగ్రకులాలకు అలంకారం లాంటిది, బీసీలకు అస్తిత్వం లాంటిది ● బీసీల విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోండి, లేదంటే కాంగ్రెస్ అధోగతి పాలవడం ఖాయం ● రాహుల్ గాంధీకి జాజుల శ్రీనివాస్ గౌడ్ లేఖ

హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రం నుండి మార్చి నెలలో భర్తీ జరిగే రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి బీసీకి, ఇంకోటి ఎస్సీ ఎస్టీలకు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు రాహుల్ గాంధీకి జాజుల శ్రీనివాస్ గౌడ్ లేఖ రాశారు. రహూల్ కు వ్రాసిన లేఖలో ప్రదానంగా దేశవ్యాప్తంగా కులగనన జరగాలని కుల గణాంకాల ఆధారంగా జనాభాదామాషా ప్రకారం ఎవరి వాటా వారికి దక్కలన్న మీ యొక్క మాటలు దేశంలోని 90 కోట్ల మంది బహుజనులకు ఎంతో స్ఫూర్తినిచ్చాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీలో కూడా మీ మాట అమలు జరిగితేనే దేశమంతా మిమ్మల్ని విశ్వసిస్తుంది,ముఖ్యంగా మీరు అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం అమలు చేసే దిశగా ఆలోచన చేయవలసిన అవసరం ఉన్నది, సామాజిక న్యాయ అమలే దేశంలో కాంగ్రెస్ పార్టీని అగ్ర భాగాన నిలబెడుతుంది. ఈ వాస్తవాన్ని మీరు గ్రహిస్తారని ఆశిస్తున్నా, ప్రస్తుతం మార్చ్ నెలలో భర్తీ చేయబోయే రెండు రాజ్యసభ స్థానాలలో ఒకటి బీసీలకు ఇంకొకటి ఎస్సీ, ఎస్టీలకు కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాశీ, రాజ్యసభ సీటు బడుగుల కు అస్తిత్వం అయితే, అగ్రకుల ధనవంతులకు అలంకారం లాంటిది, పెద్దల సభకు పేదల అస్తిత్వం కోసం పోరాడే వారిని పంపించాలే కానీ, రాజ్యసభ సీటును అడ్డం పెట్టుకొని స్కాములు చేసే గద్దలకు అవకాశం ఇస్తే ప్రజాస్వామ్యాన్ని కునీ చేస్తారు, బడుగులకు రాజ్యసభ సీటు మీరు కేటాయిస్తే తెలంగాణలో బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంట్లో అమలు చేయాలని పోరాడుతారు,అదే మీరు అగ్రకుల ధనవంతులకు అవకాశం కల్పిస్తే రాజ్యసభ సీటుతో డిల్లి పాలకులతో రాజీ పడి సొంత లాభం కోసం రాజ్యసభ సీటును వ్యాపారంగా మలుచుకుంటారు, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం నుండి అగ్రకులాలకు వారి జనాభా దామాషా కంటే చట్టసభలలో 60% అధికంగా ప్రాతినిధ్యం పొందుతున్నారు, పార్లమెంటులో కూడా అగ్రకులాల వారే అత్యధికంగా 80 శాతం ఉన్నారు. మళ్ళీ ఇప్పుడు రాజ్యసభ సీట్లు అగ్రకులాలకు కేటాయిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తీవ్రని అన్యాయం జరుగుతుంది.90 శాతం ఉన్న బహుజనుల గొంతు చట్టసభల్లో వినిపించదు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల కోసం సుదీర్ఘకాలంగా జీవితాంతం పనిచేస్తున్న వారు అనేక మంది కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు, అందులో అగ్రగన్యుడుగా బీసీల పితామహుడుగా వి హనుమంతరావు ముందు వరసలో ఉంటారు ఇలాంటి వారికి మీరు రాజ్యసభ అవకాశం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది, వారే గాకుండా తెలంగాణ ఉద్యమంలో పదవులను వదులుకొని



పనిచేసినవారు, సామాజిక న్యాయం కోసం ప్రతినిత్యం పోరాడుతున్న వారు ఉన్నారు ఇలాంటి వారిని కూడ దృష్టిలో పెట్టుకొని బీసీల విషయంలో సానుకూలంగా నిర్ణయం తీసుకుం టారని ఆశిస్తున్నశీ. లేదంటే అగ్రకుల ధనవంతులకు, వ్యాపారస్తులకు, అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ పార్టీ దేశంలోనే అధోగతి పాలవక తప్పదని సున్నితంగా హెచ్చరిస్తున్నాం, అంటూ జాజుల శ్రీనివాస్ గౌడ్ లేఖలో రహూల్ గాందికి తెలిపారు.

## చౌదరి గూడెంలోనీ పలు గ్రామాల అభివృద్ధికి కదం తొక్కిన ఎమ్మెల్యే శంకర్

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( ఫిబ్రవరి:21): స్థానిక ఎమ్మెల్యే శంకర్ ఒకే రోజు 12 గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండల పరిధిలోని కాసుల బాద్ లో 6 లక్ష ల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం జాకా రం లో 4 లక్ష ల రూపాయలతో సి సి రోడ్లు, 5 లక్ష లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు, రావీర్యల గ్రామ పంచాయతీ లో నీ వీరసముద్రం నుండి చెగిరెడ్డి ఘనపూర్ వరకు మట్టి రోడ్డు నిర్మాణం కు పూజలు చేశారు. మరియు మండల పరిధిలోని చౌదరి గూడెం లో 40 లక్ష ల రూపాయలతో సి సి రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పద్మా రం గ్రామపంచాయతీ పరిధిలోని బోయ గూడ నుండి పద్మా రం వరకు బి టీ రోడ్డు కు 1 కోటి 43 లక్ష ల తో బి టీ రోడ్డు కు శంకుస్థాపన చేశారు. అలాగే తుమ్మల పల్లి లో 10 లక్ష ల తో వి ఓ బిల్డింగ్, 4 లక్ష ల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. లచ్చం ప్యట లో 5 లక్ష లతో సి సి రోడ్లు, రెండున్నర లక్ష లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. వీరస ముద్రం లో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గత ఎమ్మెల్యే ఎలక్షన్ లలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్న నని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ఆయన అన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల లో ఇంది రమ్మ ఇళ్లు రెండవ విడతలో అందరూ లబ్ధిదారులు నిర్మించుకున లని ఆయన సూచించారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ గ్రామానికి వి ఓ బిల్డింగ్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో సి సి రోడ్లు మంజూరీ చేస్తానని హామీ ఇచ్చారు. ఆయా గ్రామాల లో పలు అభివృద్ధి కార్యక్రమాల లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు, కొందూ రుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, గుజ్జం పల్లి సర్పంచ్ ఇరాని జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే కే కృష్ణ, రావి ర్యల సర్పంచ్ నిలయ్య, కాసుల బాద్ సర్పంచ్ కుమార్ నాయక్, చందు నాయక్, చౌదరి గూడెం సర్పంచ్ శ్వేత చంద్రబాబు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# చేజారిన ఎన్ఎస్‌యూఐ అధ్యక్ష పదవి

- తుది దశకు తెలంగాణకు చెందిన అనులేఖ బుస
- మహిళ, ఓబీసీ కోటా ఉన్నప్పటికీ దళితవర్గానికి చెందిన నేతకు హైకమాండ్ చాన్స్
- వరుసగా రెండో సారి అనులేఖకు నిరాశ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన అనులేఖ బుసకు నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా(ఎన్ ఎస్ యు ఐ) అధ్యక్ష పదవిని చేపట్టే అవకాశం చివరి దశలో చేజారింది. కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంస్థ అయిన ఎనఎస్‌యూఐ జాతీయ అధ్యక్ష పదవి నియమాకానికి 15 మందికి ఆ పార్టీ అగ్రనేత, రాహుల్‌గాంధీ ఇటీవల ఇంటర్వ్యూ నిర్వహించారు. తెలంగాణ నుంచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అనులేఖ బుస ఈ ఇంటార్వ్యుకు హాజరయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధ్వర్యంలో నిర్వహించిన చివరి రౌండ్ ఇంటర్వ్యూలో ముగ్గురిని సెలెక్ట్ చేశారు. ఈ ముగ్గురిలో అనులేఖ ఉన్నారు. మహిళ, ఓబీసీ కోటా వంటి అంశాలు ఆమెకు కలిసొస్తాయని భావించినప్పటికీ రాజస్థానకు చెందిన దళితవర్గానికి చెందిన వినోద్ జఖాడ్‌కు హైకమాండ్ అవకాశం ఇచ్చింది. వరుసగా రెండో సారి తుదిదశలో అనులేఖకు ఎనఎస్‌యూఐ పదవి చేజారిపోవడంతో పార్టీ అధికారంలో ఉన్నందున తెలంగాణలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. కాగా, ప్రస్తుతం ఎనఎస్‌యూఐ జాతీయ



ప్రధాన కార్యదర్శిగా ఉన్న అనులేఖ కేరళకు ఇంచార్జిగా ఉన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అనులేఖ ఎనఎస్‌యూఐలో అంచెలంచెలుగా ఎదిగింది. గతంలో రాహుల్‌గాంధీతో కలిసి భారత జోడో యాత్రిగా దేశవ్యాప్తంగా పాదయాత్రలో పాల్గొన్నారు.

**అంతర్జాతీయ ప్రోగ్రామ్‌కి అనులేఖ** .. ఎంపి రాజకీయ నాయకత్వ లక్షణాలు, ప్రజాహిత విధానాల రూపకల్పన, ప్రజాస్వామ్య విలువలపై అంతర్జాతీయ స్థాయిలో శిక్షణనిచ్చే కాసిప్(కొన్రాడ్ అడెనౌర్ స్కూల్ ఫర్ యంగ్ పొలిటిషయన్స) నిర్వహించే పోగ్రామ్‌కి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎనఎస్‌యూఐ ప్రధానకార్యదర్శి అనులేఖ బూస ఎంపికయ్యారు. దేశం మొత్తం మీద ముగ్గురు ఈ పోగ్రామ్‌కి ఎంపిక కాగా బీజేపీ నుంచి ఇద్దరు, కాంగ్రెస్ నుంచి అనులేఖ మాత్రమే ఎంపికయ్యారు. కాసిప్ నిర్వహిస్తున్న పోగ్రామ్‌లో ఆసియా దేశాల నుంచి యువ నాయకులు పాల్గొంటున్నారు. ఈ ప్రోగ్రాంలో ప్రజాస్వామ్య పరిపాలన, రాజకీయ సంస్థల బలోపేతం వంటి అంశాలపై యువనాయకులకు అవగాహన కల్పించనున్నారు. కాసిప్ ఆసియా వ్యాప్తంగా యువ రాజకీయ నాయకులను నాయకత్వ లక్షణాలు, విధానాల రూపకల్పన, ప్రజాస్వామ్య విలువలపై ఈ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తుంది. ఈ ప్రోగ్రామ్‌లో భాగంగా అనులేఖ ఫిలిప్పీన్స, శ్రీలంక తదితర దేశాలలో పర్యటించనున్నారు. తొలిదశలో ఫిబ్రవరి 22 నుంచి 28 వరకు ఫిలిప్పీన్సలో జరిగే ప్రోగ్రామ్‌కు హాజరు కానుంది.

# క్రియేటర్స్ ఆఫ్ టుమారోస్ బిల్డ్‌థాన్" గ్రాండ్ ఫినాలే

## ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాధా టీఎంటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన తొలి వినూత్న ఇన్నోవేషన్ వేదిక "క్రియేటర్స్ ఆఫ్ టుమారో -- బిల్డథాన్ 2026" గ్రాండ్ ఫైనల్ శనివారం సాయంత్రం మాధాపూర్‌లోని శిల్పకళా వేదికలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఐఏఎస్ మాట్లాడుతూ విద్యార్థుల ఫైనలిస్టు జట్లు గుర్తించిన సమస్యలు నిజ జీవితానికి సంబంధించినవని, వాటికి ప్రతిపాదించిన పరిష్కారాలు వినూత్నమైనవని ప్రశంసించారు. పట్టుదలతో ముందుకు సాగితే ఈ ఆలోచనలు దేశంలోని పలు దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపగలవని తెలిపారు. ఇండస్ట్రీ--అకాడమియా భాగస్వామ్యం అవసరమని ఆమె పేర్కొంటూ, "పెద్ద భవనాలు గొప్పవికావు; నివాసయోగ్యమైన భవనాలే గొప్పవి" అని అన్నారు. విద్యార్థులు తమ ఆలోచనలను వాణిజ్యరంగంలోకి తీసుకువచ్చే వరకు ఆగకూడదని సూచించారు. రాధా టీఎంటీ చైర్మన్ సునీల్ సరాఫ్ మాట్లాడుతూ, యువ ఇంజినీరింగ్ ప్రతిభను ప్రోత్సహించడం, ఆవిష్కరణలకు వేదిక కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. దేశ అభివృద్ధికి సివిల్ ఇంజినీరింగ్ వెన్నెముక వంటిదని, రహదారులు, వంతెనలు, ఆనకట్టలు, భవనాలు, నీటి వనరులు వంటి మౌలిక వసతులు దేశ ఆర్థిక వృద్ధికి మూలాధారమని పేర్కొన్నారు. రాధా టీఎంటీ డైరెక్టర్ అక్షత్ సరాఫ్ మాట్లాడుతూ, "గ్రీన్ అండ్ సస్టైనబుల్ కన్‌స్ట్రక్షన్ ఫర్ ఎ గ్రీనర్




ఫ్యూచర్" అనే థీమ్‌తో నిర్వహించిన ఈ పోటీ అకాడమిక్ జ్ఞానాన్ని పరిశ్రమ అవసరాలతో అనుసంధానించడానికి వేదికగా నిలిచిందన్నారు. ఆధునిక మౌలిక వసతుల సవాళ్లకు వినూత్న, సాధ్యమైన పరిష్కారాలను విద్యార్థులు ప్రతిపాదించారని చెప్పారు. రూ. 5 లక్షలకు పైగా నగదు బహుమతులతో పాటు ఇంటర్న్‌షిప్ అవకాశాలు, ఇండస్ట్రీ గుర్తింపు సర్టిఫికేషన్లు, ఫ్యాక్టరీ సందర్శనలు, ఐఎస్ఓ శిక్షణ, ప్రముఖ నిర్మాణ నిపుణులతో ప్రత్యక్ష పరస్పర చర్య వంటి అవకాశాలు పోటీదారులకు కల్పించారు. నిర్మాణ రంగంతో అనుబంధం ఉన్న ప్రముఖ టీఎంటీ బార్ తయారీ సంస్థగా రాధా టీఎంటీ భవిష్యత్‌కు సిద్ధమైన సివిల్ ఇంజినీర్లను తీర్చిదిద్దేందుకు, సస్టైనబుల్ నిర్మాణ పద్ధతులను ప్రోత్సహించేందుకు, ఇండస్ట్రీ--అకాడమియా భాగస్వామ్యాన్ని బలోపేతం చేయేందుకు కట్టుబడి ఉందని నిర్వాహకులు తెలిపారు. కాగా జ్యూరీ సభ్యులుగా శ్రీధర్ గోపిశెట్టి -- ఫౌండర్ ఽ ప్రిన్సిపల్ ఆర్కిటెక్ట్, టీమ్ వన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జాకీ అహ్మద్ -- ఫౌండర్, జాకీ అండ్ అసోసియేట్స్, సూర్య ప్రకాష్ -- మేనేజింగ్ డైరెక్టర్, సత్యవాణి ప్రాజెక్ట్స్ అండ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డా. మహేంద్ర కుమార్ మాధవన్ -- ప్రొఫెసర్, సివిల్ ఇంజినీరింగ్, ఐఐటీ హైదరాబాద్, సి. శేఖర్ రెడ్డి -- వైస్ చైర్మన్, ఐజీబీసీ మేనేజింగ్ డైరెక్టర్, సిఎస్ఆర్ ఎస్టేట్స్ లిమిటెడ్, రాజ్‌కుమార్ కంచర్ల -- మేనేజింగ్ డైరెక్టర్, కంచర్ల ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా "వాటర్ ట్రీట్‌మెంట్ వ్యర్థాలను సస్టైనబుల్ బిల్డింగ్ సొల్యూషన్స్‌గా మార్పు" అనే వినూత్న ప్రతిపాదనతో సీవీఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ జట్టు విజేతగా నిలిచింది. ఈ జట్టుకు రూ. 2.5 లక్షల నగదు బహుమతి ప్రదానం చేశారు. అలాగే రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ), బాసర మొదటి రన్నరప్‌గా రూ. 1 లక్ష గెలుచుకోగా, జేఎన్‌టీయూ హైదరాబాద్ రెండో రన్నరప్‌గా రూ. 50,000 నగదు బహుమతి అందుకుంది.

# గొర్రెలను అపహరించిన దొంగలు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 21): గుర్తుతెలియని వ్యక్తులు 20 గొర్రెలను అపహరించిన సంఘటన చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చేవెళ్ల మండలం మీర్జాగూడ గ్రామానికి చెందిన చన్గోముల్ యశ్వంత్ గొర్రెలను కాస్తున్నాడు. తన దగ్గర 100గొర్రెలు ఉన్నాయి. రోజు మాదిరిగా ఈనెల 19వ తేదిన గొర్రెలను కాసి సాయంత్రం 7గంటల సమయంలో గొర్రెలను షెడ్డులో ఉంచి ఇంటికి వెళ్లాడు. మరుసటి రోజు మధ్యాహ్నం సమయంలో గొర్రెల షెడ్డుకు వెళ్లి చూడగా గొర్రెల చుట్టు వేసిన పెన్సింగ్ కట్ చేసి ఉంది. గొర్రెలను వెంటనే లెక్కించగా 100 గొర్రెలల్లో 20గొర్రెలు కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికిన ఫలితం లేదు. పనిమనిషిని అడుగ్గాగ తనకు తెలియదంటూ సమాధానం ఇచ్చాడు. రాత్రి సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గొర్రెలను అపహరించిన వ్యక్తులపై చట్టరీత్య చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరారు. సుమారు గొర్రెల విలువ సుమారు 2లక్షల వరకు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా చేవెళ్ల మండలం దుద్దాగు గ్రామంలో ఆరు గేదెలు అపహరణకు గురయ్యాయని బాధితులు రాజు, గోపాల్ తదితరులు తెలిపారు. రోజుమాదిరిగానే పొలం వద్ద గేదెలను కట్టేసి ఇంటికి వచ్చి పడుకున్నారు.

# మొక్కజొన్న రైతులకు డబ్బులు వెంటనే చెల్లించాలి

## సొసైటీ ముందు ధర్నా నిర్వహించిన రైతులు



కందుకూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21) గత సంవత్సరములో ప్రభుత్వానికి మొక్కజొన్నలు ఇచ్చిన రైతులకు డబ్బులు వెంటనే చెల్లించాలని రైతులు డిమాండ్ డిమాండ్ చేశారు శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు మాజీ సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత డిసెంబర్ నెలలో నేదునూరు,పలు గ్రామాల్లోని సుమారు 167 మంది రైతులు మొక్కజొన్న దాన్యన్ని అమ్మడం జరిగిందన్నారు. నేటి వరకు మొక్కజొన్న లకు సంబదించిన డబ్బులను చెల్లించలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు బకాయిపడిన మొక్కజొన్న డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ నల్లి శ్రీధర్ ముదిరాజ్, వార్డ్ మెంబెర్ ప్రవీణ్ యాదవ్, నాయకులు సర్గారీ బాల్ రెడ్డి, నీరటి వేంకటేష్, మర్ల ఆంజనేయులు, లక్ష్మణ్ ముదిరాజ్, రైతులు బద్దుల పోచయ్య, నారమోని లక్ష్మయ్య ,దామోదర్, పర్వతాలు ,యాదయ్య ,నరసింహ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తాం

## రౌడీషీటర్లకు సీఐ కౌన్సిలింగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21): రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడియాక్ట్ అమలు చేస్తామని, చట్టా వ్యతిరేక కార్యకలాపాలకు పాలు పడితే, కఠిన చర్యలు తప్పవని పహాడీషరీఫ్ పోలీస్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి రౌడీలను హెచ్చరించారు. ఈ మేరకు శనివారం పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఆయన రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు తీసుకొచ్చేందుకు ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రౌడీ షీటర్ల నేరచరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు, ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ స్తితి గతులను అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు ఏద్దైనా నేర కార్యకలాపాలలో పాల్గొన్నట్లు తేలితే, ఎవరైనా బాధితులపై వేధింపులు, శారీరక నేరాలు, హ్యాపీ నేరాల గురించి ఏవైనా ఫిర్యాదులు వస్తే వారిపై పిడి యాక్ట్ చట్టం ప్రయోగా ఇస్తామని హెచ్చరించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సన్ సిటీ గౌతమ్ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం




గండిపేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 21) హైదర్ షాకోట్ డివిజన్ పరిధిలోని సన్ సిటీ గౌతమ్ మోడల్ పాఠశాలలో శనివారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సును తెలంగాణ డిజిటల్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్స్ అండ్ సైబర్ వారియర్స్ మహేందర్ రెడ్డి నిర్వహించారు. విద్యార్థులకు నేటి సమాజంలో సాంకేతిక ను అడ్డుపెట్టుకొని సైబర్ నేరాలు ఎలా చేస్తున్నారో వివరించారు. సైబర్ నేరాల తో విద్యార్థులు వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని. అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి రహస్య పిన్ నెంబర్, ఓటిపి వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో చెప్పవద్దని సూచించారు. తమ వ్యక్తిగత ఫోటోలను వివరాలను ఫోన్లో పెట్టవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.